మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

1

నవతెలంగాణ

ఆదివారం 30 జులై 2023



పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-కొండాపూర్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. మండలంలోని గొల్లపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. హుడ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పేద రైతులకు పంటలు నష్టపోయిన రైతులకు ఎరువులు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలన్నారు. అధికారులు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి.. ప్రభుత్వానికి నివేదికలు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బి.యాదవ రెడ్డి, జిల్లా నాయకులు మాణిక్యరెడ్డి, ప్రభాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం



- ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డి • మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా సునీతాలక్ష్మారెడ్డి
- మాజీ మంత్రి గీతారెడ్డి మళ్లీ అసెంబ్లీ బరిలోకి సిద్ధం • వారసులుగా తూర్పు జయారెడ్డి, దామోదరం త్రిష
- విజయశాంతి సైతం ఉమ్మడి మెదక్ జిల్లా ఎన్నికల బరిలోనే..

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పోరాడుతునే ఉన్నారు. ఇప్పటికీ కనీస ప్రాతినిధ్యం లేదు. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నందున మహిళలు ప్రజాప్రతినిధులుగా రాణిస్తు న్నారు. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లోనూ తమకు సగభాగం అవకాశాలు రావాలని కోరుతున్నారు. ఆ దిశగా ఆయా రాజకీయ పార్టీల నుంచి మహిళలు ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. గెలిచి ఎంపీ, ఎమ్మెల్యేలుగా మంత్రులుగా కూడా పనిచేసి సమర్థతను చాటుకుంటున్నారు. ఇంకొందరు పోటీ చేసేందుకు పార్టీల్లో చురుగ్గా పని చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎప్పటి నుంచో మహిళలు యాక్టీవ్ రాజకీయాల్లో ఉంటున్నారు. ఇప్పటికే నలుగురు ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొంది వివిధ హెూదాల్లో పని చేయగా కొత్తగా ఎన్నికల బరిలోకి దిగేందుకు ఇంకొందరు సిద్ధమవుతున్నారు.





మూడుసార్లు ఎమ్మెల్యే, మంత్రి.. ప్రస్తుత మహిళా కమిషన్ చైర్‌పర్సన్

ఉమ్మడి మెదక్ జిల్లాలో ముగ్గురు మహిళా నాయకులున్నారు. ఇప్పటికే రెండు మూడుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. 1999, 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి మంత్రివర్గంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి గా పని చేశారు. 2014, 2018 ఎన్నికల్లో కూడా ఆమె కాంగ్రెస్ నుంచి పోటీ చేసి టీఆర్ఎస్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత ఆమె కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర మహిళా కమీషన్ చై ర్‌పర్సన్‌గా నియమించబడ్డారు. ప్రస్తుతం ఆమె మ హిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా కొనసాగుతునే వచ్చే ఎ న్నికల్లో నర్సాపూర్ నుంచి పోటీ చేయాలని చూస్తు న్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్ ఇవ్వాలని కోరుతు న్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆరోగ్యం పైబడినందున తనకు అవకాశం వస్తుందనే ధీమాతో నియోజకర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.



మంత్రిగా పనిచేసిన గీతారెడ్డి

జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జెట్టి గీతారెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత తెలంగాణ సిద్ధించాక జరిగిన 2014 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసిన ఆమె కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2018 ఎన్నికల్లోనూ పోటీ చేసినప్పటికీ ఆమె బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్యరావు చేతిలో ఓడిపోయారు. ప్రస్తుతం జహీరాబాద్ లేదంటే కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ స్థానాల నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయి.



ఉద్యమాల్లో.. అసెంబ్లీలో యాక్టీవ్ పద్మాదేవేందర్‌రెడ్డి

తెలంగాణ ఉద్యమంలో యాక్టీవ్ మహిళా నాయకురాలుగా పనిచేసిన పద్మాదేవేందర్‌రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలానికి చెందిన ఆమె మొదట్లో జెడ్పీటీసీగా గెలుపొందారు. తెలంగాణ ఏర్పడ్డాక మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. మొదటి సారి గెలిచినప్పుడు డిప్యూటీ స్పీకర్‌గా కూడా పనిచేశారు. మహిళా కోటాలో మంత్రివర్గంలోకి చోటు లభిస్తుందని ఆశించినప్పటికీ ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు అవకాశం ఇవ్వడంతో ఆమెకు ఛాన్స్ దక్కలేదు.

రాములమ్మ సైతం ఇక్కడి నుంచే..

సినీస్టార్ విజయశాంతి సైతం రాజకీయాల్లోకి వచ్చారు. మొదట్లో టీఆర్ఎస్‌లో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2009లో మెదక్ ఎంపీగా టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత ఆమె కేసీఆర్‌తో విభేదించి కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేశారు. 2014 ఎన్నికల్లో తిరిగి మెదక్ ఎమ్మెల్యేగా పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేంద ర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. క్రమంగా కాంగ్రెస్‌కు దూరమైన ఆమె బీజేపీలో చేరి యాక్టీవ్‌గా పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ ఎంపీగా లేదంటే సంగారెడ్డి, మెదక్ ఎమ్మెల్యేగానైనా పోటీ చేసే అవకాశముందంటున్నారు.





యువ మహిళా నాయకులు

మెదక్ ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే నలుగురు సీనియర్ మహిళా నాయకులున్నారు. వీరితో పాటు మరో ఇద్దరు యువ మహిళా నాయకులు కూడా రాజకీయాల్లో యాక్టీవ్ రోల్ పోషిస్తున్నారు.

వారిద్దరు కూడా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుల వారసులుగా రాజకీయ అరంగ్రేటం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులైన తూర్పు జగ్గారెడ్డి కూతురు తూర్పు జయారెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాజకీయాల్లోకి వచ్చారు. తండ్రి జగ్గారెడ్డి ఓ కేసు విషయంలో జైలుకు పోవడంతో ఆయన తరపున .జయారెడ్డి ఎన్నికల ప్రచార బాధ్యతలు చేపట్టారు. అనర్గలమైన వాగ్ధాటితో ప్రజల్ని ఆకర్షించి తండ్రికి మిం చిన కూతురు అనిపించుకున్నారు. అప్పటి నుంచి ఆమె కాంగ్రెస్ పార్టీ లో యాక్టీవ్‌గా పనిచేస్తున్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రలో ఆమె జనసమీకరణ, యాత్ర నిర్వహణలో క్రియాశీలకంగా పనిచేసి సీనియర్ కాంగ్రెస్ నాయకుల దృష్టిని ఆకర్షించారు. మరో పక్క మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదరం రాజనర్సింహ్మ కూతురు త్రిష కూడా యాక్టీవ్ రాజకీయాల్లోకి వచ్చారు. అందోల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో అందోల్ నుంచి పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నట్లు చెబుతున్నారు.

మరోసారి కేసీఆర్‌ను ఆశీర్వదించాలి

- మన గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేసుకోవాలి • రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు







నవతెలంగాణ- గజ్వేల్

అభివృద్ధిని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్న వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పాలని, గజ్వేల్ అభివృద్ధిని, ముఖ్యమంత్రి కేసీఆర్ను మహిళలు మరోసారి ఆశీర్వదించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గంలో మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ సుడిగాలి పర్యటన చేశారు. కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ సమీకృత భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంతో పాటు గజ్వేల్ అభివృద్ధిని శరవేగంగా పూర్తి చేస్తున్న ముఖ్యమంత్రిని మరోసారి దీవించాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గంలోని 181 మంది లబ్దిదారులకు రూ.1 కోటి 79 లక్షల ఇరవై వేల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, రూ.33 లక్షల 80 వేల విలువైన 57 సీఎంఆర్ఎఫ్ చెక్కులను, 23 మంది పూజారులకు దీపధూప నైవేద్యం ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామన్నారు. గుళ్లలో ప్రతిరోజు ధూప దీప నైవేద్యంతో పూజ జరగాలని 23 దేవాలయాలకు ప్రొసీడింగ్స్ అందించామన్నారు. 'ఒకప్పుడు ఆడపిల్ల పేద తల్లిదండ్రులకు బరువు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడపిల్ల పెళ్లికి ఒక రూపాయి కూడా సాయం అందించలేదు. కెసిఆర్ కుల, మతాల భేదం లేకుండా నిరుపేద ఆడపిల్లలందరి పెళ్లికి రూ.1 లక్ష 116 అందిస్తున్నట్లు చెప్పారు. 181 మందికి రూ.1 కోటి 8 లక్షల 2 వేల విలువైన కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించామన్నారు. ఇప్పటివరకు గజ్వేల్ నియోజకవర్గంలో 11777 మందికి రూ.108 కోట్ల 2 లక్షల 53 వేల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు మంత్రి చెప్పారు. రూ.33 లక్షల 80 వేల విలువైన 57 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించామన్నారు. ఇప్పటివరకు 1092 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. గజ్వేల్‌లో అన్ని రకాల స్కానింగ్ సౌకర్యంతో ఆస్పత్రిని నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రూ.28 కోట్లతో గజ్వేల్‌లో మరో వంద పడకల ఆస్పత్రిని నిర్మించామని. 20 రోజుల్లో ఆ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుందన్నారు. శ్రీగిరిపల్లిలో కూడా కెసిఆర్ రాకముందు ఎకరానికి 10 లక్షల రూపాయలు ఉన్న భూమి విలువ నేడు ఎకరానికి మూడు కోట్ల రూపాయలకు చేరిందన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, గడ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్ బయ్యారం శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు

రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, హరీశ్‌రావు చేతుల మీదుగా శనివారం గజ్వేల్ పోలీస్ అసిస్టెంట్ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ప్రజ్ఞాపూర్‌లో స్ట్రీట్ లైట్లు, ఈద్గా కాంప్లెక్స్, గ్రేయాడ్ ప్రారంభించారు, శ్రీగిరిపల్లిలో గ్రామ పంచాయతీ నూతన భవనం, శ్రీ గిరిపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, యాదవ కమ్యూనిటీ హాల్, వెటర్నరీ దవాఖాన ప్రారంభించారు. గజ్వేల్ పట్టణంలో సంగాపూర్ డబుల్ బెడ్రూంలో బస్తీ దవాఖాలను ప్రారంభించారు. గజ్వేల్లో కెమిస్ట్రీ భవనం ప్రారంభించారు.

నవ తెలంగాణ కొండపాక: రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్ష మేరకు కేసీఆర్ పాలనలో గ్రామాలు సస్యశ్యామలంగా తయారయ్యాయని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం మంగోల్‌లో నూతన గ్రామ పంచాయితీ భవనం, మహిళా మండలి భవనం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాన్ని రూ.19 కోట్లతో వివిధ కుల సంఘాలు, చెరువులు, రహదారి నిర్మాణ అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. ఆంధ్ర పాలకుల పాలనలో నిర్లక్ష్యానికి గురి అయిన తెలంగాణ తాగునీటి సాగునీటి కష్టాలు తీరాయన్నారు. మల్లన్న సాగర్ నిర్మాణంతో బోర్లలో బావులలో నీటిఊటలు పెరిగి పంటలు పెరిగాయన్నారు. ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి,వైస్ ఎంపీపీ దేవి రవీందర్, మంగోల్ గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడారు. ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాదా కిషన్ శర్మ, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు అనంతుల అశ్విని ప్రశాంత్, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు సద్గుణ రవీందర్, సర్పంచులు పోల్యంపల్లి జయంతి నరేందర్, కోల శ్రీనివాసు, ఎంపిటిసి సభ్యురాలు చిట్యాల హరిత సంతోష్ రెడ్డి, వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: వాగు అవతలి గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయడంతో పాటు గట్ల మల్యాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేశామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు, సదుపాయాలతో గట్లమల్యాల గ్రామాన్ని ఆదర్శంగా చేసుకుంటున్నామని స్పష్టం చేశారు. గట్లమల్యాలలో రూ.1.63 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. అంతకుముందు గ్రామ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో పీరీల పండుగ సందర్భంగా దట్టి కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్కెన్నపల్లి మోడల్ స్కూల్ నుంచి సీతారాంపల్లి వరకూ రూ.1.33 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. నంగునూరు మండలంలోని వాగు అవతలి గ్రామాలకు ఉపయోగమయ్యేలా పీహెచ్ సీ కేంద్రాన్ని తెచ్చుకున్నామని తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు అక్కెన్నపల్లి వాగు ప్రవాహం పెరిగిన దరిమిలా రాష్ట్ర మంత్రి హరీశ్ రావు సంబురం వ్యక్తం చేశారు. కొబ్బరికాయ కొట్టి పసుపు, కుంకుమ చల్లి, పూలతో గంగమ్మకు జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రోజాశర్మ, జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్ణ కంటి రేణుక వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, సొసైటీ చైర్మన్లు రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి,ఎంపీటీసీ బెదురు తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు రవీంద్ర చారి, వీర్యనాయక్, ఓజాలు పాల్గొన్నారు.

బూటకపు హామీలు ఇచ్చిన బీజేపీ ఎమ్మెల్యే

- పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించాలి
- చేగుంట పట్టణంలో మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి సుడిగాలి పర్యటన



నవతెలంగాణ- చేగుంట

బీజేపీ ఎమ్మెల్యే 27 బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తరువాత ఇప్పటివరకు ఒక్క పని కూడా చేయలేదని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మాలని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో శనివారం ఎంపీ సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా మహంకాళి అమ్మవారు, స్టేషన్ రోడ్‌లో భూలక్ష్మి, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, నల్ల పోచమ్మ, రామమ్మ దేవాలయాలను దర్శించుకున్నారు. అనంతరం వివిధ సంఘాల అధ్యక్షులు ఎంపీని పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు బట్టల పంపిణీ చేశారు. వీరముష్టి సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. విద్యుత్ షాక్‌తో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లైన్మెన్ శివకుమార్ను పరామర్శించారు. టైలర్ షాప్‌లో బట్టలు కుట్టారు. బుడగ జంగాల కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిలవడంతో వీధులన్నీ పరిశీలించి, తక్షణమే మురికి కాలువ ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు. గీత హై స్కూల్ దగ్గర అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కుల సంఘాలు, కార్యకర్తలతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెడుతున్నారని తెలిపారు. రైతుబంధు, ఇంటింటికి నీరు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తే, ఎనిమిది గంటలే చాలు అన్నట్టుగా ఇతర పక్షాలు మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక వలసలు ఉండేవని, ఇప్పుడు పూర్తిగా తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రశ్నించే గొంతును అవుతానంటే ప్రజలందరూ ఓట్లు వేస్తే దుబ్బాకలో అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ పనిచేసే ప్రభుత్వాన్నీ ఆశీర్వదించాలన్నారు. మళ్లీ ప్రభుత్వం వస్తే ప్రజలకు ఎలాంటి కష్టాలు ఉండబోవన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపిటిసి వెంకటలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు స్వర్గం సిద్ధిరాములు, రఘురాములు, వివిధ శాఖల ఏఈ లు, డీ ఈ లు, కోఆప్షన్ సభ్యులు సంద్రు గు రవి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగేష్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి చాట్ల సంతోష్, మహంకాళి సంఘం సభ్యులు సిద్ధ రాములు, వీరముష్టి సంఘం సభ్యులు ఎల్లేష్, ఆరె కటిక సంఘం సభ్యులు శ్రీను, రాజేష్, అమాని సంఘం అధ్యక్షులు సోమ వెంకటి, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మేస్త్రి సంఘం అధ్యక్షులు సోమ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 2 నుంచి 18 వరకు అమరుల యాదిలో..

- జిల్లావ్యాప్తంగా సామాజిక చైతన్య యాత్రలు
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్

నవతెలంగాణ-సంగారెడ్డి: ఆగస్టు 2 నుంచి 18 వరకు అమరుల యాదిలో జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న సామాజిక చైతన్య యా త్రలను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు ఆశన్నగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ప్రజా సంఘాల కార్యాలయంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. అగష్టు 2 బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి నుంచి 18న సర్వాయి పాపన్న 373వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్రలను 'అమరుల యాదిలో' పేరుతో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అమర వీరులత్యాగాలను నేటి సమాజానికి తెలుపుతూ, కల్లుగీత వత్తిలో ఉపాధి - ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు గత 20 ఏండ్ల నుంచి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. 2016లో ఖిలాషాపురం నుంచి గోల్కొండ కోటకు రాష్ట్ర బస్సు యాత్ర నిర్వహించామని గుర్తు చేశారు. 2017లో పాపన్న యాదిలో పది యాత్రలు రాష్ట్రవ్యాప్తంగా జరిపామన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్మ భిక్షం, యస్ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య, పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్దేల్లి, బుచ్చి రాములు, బైరు మల్లయ్య తదితర సంఘ నాయకులను స్మరించుకుంటు ఈ యాత్రలు జరుగుతునాయన్నారు. సామాజిక సేవకులు, సంఘ సంస్కర్తలు పూలే, సావిత్రి బాయి పూలే. నారాయణ గురు, పేరియార్ రామ స్వామి, సాహు మహరాజ్, అంబేద్కర్ లాంటి మహానుబావుల జీవిత విశేషాలను నేటి తరానికి తెలియజేస్తున్నామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కేటీఆర్ గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనం, సేఫ్టీ మోకులు ఇవ్వాలన్నారు. బీసీ కుల వత్తిదారులకు ఇస్తామన్న లక్ష రూపాయలు గీత కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే సెప్టెంబర్‌లో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తావ ఎన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు. నాగరాజ్ గౌడ్, రాములు గౌడ్, నరసింహ గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కష్ణ గౌడ్, హరీష్ గౌడ్, రంగన్న గౌడ్, ప్రతాప్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, మల్లేశం గౌడ్, గంగయ్య గౌడ్, శివరాం గౌడ్, మల్లేశం గౌడ్, యాదయ్య గౌడ్, వెంకటేశం గౌడ్, మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ అన్నారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో రెండో రోజు శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకమన్నారు. కార్మిక హక్కులను హరిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9, 10 తేదీల్లో దేశవ్యాప్తంగా మహాపాడవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని.. పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల మీద దాడి చేస్తూ పెట్టుబడిదారులకు చుట్టాలుగా మారుస్తున్న మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అనునిత్యం పెట్టుబడిదారులకు జపం చేస్తున్న మోడీ.. కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించడం లేదన్నారు. కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు నాయకులు రాజయ్య, బాగా రెడ్డి, పాండురంగారెడ్డి, ప్రవీణ్, మైపాల్, నర్సింహారెడ్డి, విద్యాసాగర్, సురేష్, శ్రీధర్, నరేష్, నర్సింలు, సంతోష్, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- రూ.1100 కోట్ల సీసీఎస్ డబ్బులను యాజమాన్యం చెల్లించాలి
- ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. థామస్‌రెడ్డి



నవతెలంగాణ - మెదక్: తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో రీజినల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఎన్నో త్యాగాలు చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు పదేళ్లగా జీతాలు పెరగక మానసిక, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన రెండు పీఆర్సీలు, ఏరియర్స్ బకాయిలు, రూ.1100 కోట్ల సీసీఎస్ నిధులను యాజమాన్యం విడుదల చేసే విధంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరువ తీసుకోవాలన్నారు. కార్మికుల పనిభారం తగ్గించాలని, మహిళా సిబ్బందికి డిపోల్లో, టెర్మినల్ పాయింట్ల వద్ద తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. యజమాన్యం ఇష్టారాజ్యాంగా ఉద్యోగుల పై బెదిరింపులకు పాల్పడుతున్నారని, లీవ్‌లు ఇవ్వక, కార్మిక చట్టాలను పక్కకు పెట్టి ఎనిమిది గంటలకు బదులు 12 నుంచి14 గంటలు ఉద్యోగులచే పని చేయిస్తున్నట్లు తెలిపారు. ఆర్టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సంస్థ ఎండీ, ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు ఆర్థిక పరమైన ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు బడ్జెట్ లో ఆర్టిసి ఉద్యోగుల సంక్షేమానికి వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు. బీజేపీ వలన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యమయ్యాయని, బిజెపి మాటలు వినే పరిస్థితి లేదని, కాంగ్రెస్ ను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుకుంటేనే ఆర్టిసి సంస్థ ముందుకు పోతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకొని బడ్జెట్ లో వాటా కల్పిస్తదని సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానం మేరకు నెరవేర్చాలని కోరారు. ఉద్యోగులకు సంబంధించిన రూ.1100 కోట్ల సీసీఎస్ డబ్బులను వెంటనే ఇవ్వాలని ఎండి సజ్జనర్, యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూషన్ పిఎఫ్ చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, జిపిరెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు బి.యాదయ్య, రాష్ట్ర కోశాధికారి ఆర్.రాఘవ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎం.శాకయ్య, గుండెల్లి రవీందర్, స్థానిక నాయకులు మొగులయ్య, సంగమేశ్వర్, కె.రాజు, పడిగే నర్సింలు, మంగమ్మ, జ్యోతి, ప్రమీల, నెహ్రు, మహేష్ రెడ్డి, సుబ్బారావు, గూడూరి శంకర్, జహీరుద్దీన్ ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధనకు కదిలిన ఉద్యోగ, ఉపాధ్యాయులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఎస్ రద్దు చేయాలని.. పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ యూనియన్ చేపట్టిన రథయాత్ర శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు రథయాత్ర సభ్యులకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. సంగారెడ్డి ఐబి నుంచి మల్కాపూర్ చౌరస్తా వద్దగల హైదరాబాద్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు స్థిత ప్రజ్ఞ, కల్వాల్ శ్రీకాంత్, మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు చేసిన వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. ఒక సాధారణ ఉద్యోగి పదవి విరమణ అనంతరం కూడా సామాన్య జీవితం గడపడానికి చేయూతగా ప్రభుత్వం అందించేదే పెన్షన్ అని అన్నారు. పెన్షన్ బిక్ష కాదు అని.. పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు అన్నారు. ఆ హక్కును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. ఈ డిమాండ్ సాధన కోసం ఆగస్ట్ 12న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నరేష్, ఉపా ధ్యక్షులు పోల శ్రీనివాస్, రాష్ట్ర సహాధ్యక్షులు తలారి శ్రీనివాస్, కార్యదర్శి ఆంజనేయులు, అమత్, నర్సింలు, సుభాష్, ప్రవీణ్, మధుసూదన్, మల్లికార్జున్. జిల్లా అధ్యక్షులు రాం చందర్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి వర ప్రసాద్, కోశాధికారి. మల్లేష్, నాయకులు ఫరూక్, ప్రకాష్, భాస్కర్, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు వైద్య నాథ్, బి.సాయిలు, సోమ శేఖర్, భాస్కర్, మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆగస్టు 13న నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని.. శనివారం సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్‌తో కలిసి పద్మశాలి సంఘం నేతలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. రాజ్యాధికారం సాధన కోసం ఆగస్ట్ 13వ సిద్దిపేట కోరుట్ల పట్టణంలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గంధ మల్లే రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పాలడుగు పాండు, సంగా రెడ్డి పట్టణ అధ్యక్షులు తౌటి భగవాన్దాస్, ప్రధాన కార్యదర్శి చిట్యాల విశ్వనాథం, కోశాధికారి రుక్కయ్య, చేవెళ్ల జ్ఞానేశ్వర్, చేవెళ్ల మాధవ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు శ్రీరామ్ వెంకట్, ఉపాధ్యక్షులు గడ్డం సుధాకర్, కోట నరసింహులు, వెంకట్ ,సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి 2



నవతెలంగాణ

ఆదివారం 30 జులై 2023

త్యాగానికి ప్రతీక మొహరం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మొహరం పర్వదినాన్ని అందరు త్యాగానికి ప్రతీకగా జరుపుతారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పీర్ల పండుగ (మోహరం) పురస్కరించుకొని మండలంలోని చిట్కుల్‌లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో చద్దరు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పీర్లలను దర్శించుకుని చద్దరు కప్పారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. మొహరం పర్వదినాన్ని త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకుంటారన్నారు. ఒకరి సాంప్రదాయాలను మరొకరు గౌరవించుకోవడం మనకు ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జైనులద్దీన్ అజ్జు, శ్యామ్సుద్దీన్, ఖుబుద్దిన్, గౌసుద్దీన్, ఖాజామియ, అంజద్, అక్బర్, అష్రఫ్, మహమూద్, వెంకటేశ్, శ్రీను, రాజ్ కుమార్, వెంకటేశ్, విష్ణు, ముస్లిం సోద రులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సరిహద్దుల్లో నేరాలు అదుపు

నవతెలంగాణ-న్యాల్‌కల్

సరిహద్దు ప్రాంతమైన హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు తగ్గాయని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్అన్నారు. హద్నూర్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను, కేసుల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హద్నూర్ పోలీసులు ప్రజలతో మమేకమై అయ్యారన్నారు. పోలీస్ ఉద్యోగాల రిక్రూట్మెంట్ త్వరలో పూర్తి కానుందని.. దీంతో సిబ్బంది కొరత తీరనున్నదన్నారు. ఎస్పీ వెంట జహీరాబాద్ డీఎస్పీ రఘు, జహీరాబాద్ గ్రామీణ సీఐ నోముల వెంకటేష్, ఎస్సై రామానాయుడు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-రాయికోడ్

మహబద్‌పూర్ గ్రామానికి చెందిన జాజుల జైపాల్, చాకలి పాండు, సాలె శ్రీనివాస్, మేతరి రవి, కుమ్మరి సుధాకర్, బర్దిపూర్ మల్లేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీని వీడి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బసవరాజ్ పటేల్, డీసీఎంహెచ్ మాజీ చైర్మెన్ సిద్ధాన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన మున్సిపల్ చైర్మెన్, కమిషనర్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఖేడ్ మున్సిపాల్టీ అభివృద్ధి కోసం రూ.10 కోట్లు చేయించ'డం పట్ల ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని మున్సిపల్ చైర్మెన్ రుబీనా నజీబ్, కమిషనర్ మల్లారెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. వారితోపాటువారితో పాటుగా మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



అంగరంగ వైభవంగా దుర్గమ్మకు బోనాలు

నవతెలంగాణ-గుమ్మడిదల





గుమ్మడిదల గ్రామంలో గల దుర్గమ్మ అమ్మవారికి బండ్లు, బోనాలను భక్తులు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఈ ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. గ్రామం లోని పోర్చుగారి బోనాలు భాజా భద్రంత్రీలతో పోతరాజుల విన్యాసాలతో ఆకర్షణీయంగా నిర్వహించారన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, గ్రామ దేవాలయ కమిటీ చైర్మెన్ పడమటి లక్ష్మారెడ్డి, వైస్ చైర్మెన్ చిమ్ముల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి, సరెడ్డిగారి బిక్షపతి రెడ్డి, పాలకవర్గం సభ్యులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మొహరం వేడుకల్లో పాల్గొన్న పట్నం రవితేజ

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని దుబ్బకుంట గ్రామంలో జరిగిన మొహరం వేడుకల్లో పట్నం రవితేజ పాల్గొని.. పీర్లను దర్శించుకుని, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం కొనసాగుతుండగా మండలంలోని వివిధ గ్రామాల పేద ప్రజల సమస్యలను బీఆర్ఎస్ నాయకులు ప్రేమానందం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పట్నం రవితేజ వెంటనే స్పందించారు. గుల్లపల్లి గ్రామంలో ఎర్రోళ్ల అశోక్ అనారోగ్యంతో మృతి చెందగా అతడి భార్య ప్రమీలకు, చెట్ల గోపారం గ్రామానికి చెందిన డి.రాజు ఆర్థిక పరిస్థితులు బాగా లేనందువలన మృతిచెందగా వారి కుటుంబానికి, ముందేనిపల్లి రైతు లక్ష్మీనారాయణ ఎడ్లు అకస్మాత్తుగా మరణించినందున వారి కుటుంబానికి అండగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రేమానందం, పిఎంకె కుటుంబీకులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు దోసపలిలో బోనాలు

నవతెలగాణ-మనూర్

మండల పరిధిలోని దోసపల్లిలో నేడు(ఆదివారం) బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ దేవతలకు యజ్ఞం చేస్తూ పూజ చేసి.. అందరు కలిసి దేవతలకు బోనాలు సమర్పించనున్నట్టు చెప్పారు. అనంతరం అన్నదానం కార్యక్రమం కూడా ఉంటుందన్నారు.

ప్రణాళికల్లేని అధికార యంత్రాంగం





- వాన పడిందంటే రోడ్లపై మోకాళ్లోతు గుంటలు
- జలమయంగా మారుతున్న లోతట్టు కాలనీలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పదేండ్లుగా ఇదే తంతు..

నవతెలంగాణ-జహీరాబాద్

వర్షాకాలం రాగానే అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టడం.. వర్షాలు తగ్గగానే పట్టించుకోకపోవడంతో ప్రతీయేడు జహీరాబాద్ పట్టణ ప్రజలు వరద నీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆడపాదడపా రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి, మురుగునీటి కాలువలను శుభ్రపరచడం పరిపాటిగా మారిందే తప్పా.. సమస్య పరిష్కారానికి ఓ నిర్దిష్ట ప్రణాళిక లేకపోవడంతో కాలనీలన్నీ జలదిగ్బంధంలో కూరు కుపోతున్నాయి. గత పదేండ్లుగా ఇదే తంతు కొనసాగు తున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం చేపట్టకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టణాభివృద్ధికి గతంలో మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దిన్‌తో కలిసి ప్రస్తుత మంత్రి హరీశరావు, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు సైకిల్ యాత్ర నిర్వహించి.. జహీరాబాద్ పట్టణంలో ఎక్కడ వర్షపు నీరు వస్తున్నాయి, ఎక్కడ రోడ్లు దెబ్బతింటున్నాయి, వాటిని ఎలా పరిష్కరించాలి అనే ప్రణాళిక తయారు చేశారు. వాటికి కావాల్సిన నిధులను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ ఆ నిధులను మళ్లించి.. రాజకీయ నాయకులు, ప్రముఖులు ఉంటున్న నూతనంగా వెలసిన కాలనీలకు సీసీరోడ్లు, డ్రయినేజీలు నిర్మించారు. దీంతో ఆ సమస్య అలాగే మిగిలిపోయింది. మున్సిపాల్టీ అభివృద్ధికి కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నా.. ఆ నిధులను ఎక్కడికి వెళుతున్నాయి.. ఎక్కడ అభివృద్ధి జరుగు తుందని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంత్రి హరీశ్‌రావు సైకిల్ యాత్ర చేసి మంజూరు చేసిన నిధులు, నాడు ప్రతిపాదించిన పనులు నేటికీ ఎందుకు పూర్తికాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని వరద నీరు మొత్తం బైపాస్ గుండా వెళ్లి రంజోల్ గ్రామంలో శుద్ధి చేయడానికి.. నీటి శుద్ధి యంత్రాలను అమర్చడం కోసం కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటు ఏజెన్సీల ద్వారా సర్వేలు నిర్వహించారు. పాలకమండలి లేకపోవడంతో ఆ సర్వేలు, వాటి రిపోర్టులన్ని మూలన పడిపోడాంయి. దీంతో చిన్న వర్షాలు వచ్చినా.. లోతట్టు ప్రాంత కాలనీలన్నీ జలమయంగా మారిపోతున్నాయి. ఇటీవలే పట్టణంలోని వసంత్ విహార కాలనీ, గడి, డ్రీమ్ ఇండియా కాలనీల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.శరత్, ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి పర్యటించి తక్షణ చర్యలు చేపట్టేందుకు ఆదేశించినప్పటికీ.. వారి ఆదేశాలు కూడా పాటించనందున ఆయా కాలనీలు జలమయంగా మారిపోయాయి. పట ణంలోని ఎస్బిహెచ్ కాలనీలో రోడ్లు వేసేందుకు ఆయా కాల నీకి చెందిన ప్రజలు ఎమ్మెల్యే మాణిక్‌రావుతో పాటు మున్సి పల్ అధికారులకు పలు దఫాలుగా విజ్ఞప్తులు ఇచ్చినప్పటికీ ఫలి తం లేకుండా పోయింది. అల్గోల్ బైపాస్ నుండి భారత్‌నగ ర్ గుండా వెళ్లే రోడ్డులో మరమ్మతులు చేసి నిర్మించేం దుకు నిధులు మంజూరు చేసి ఏండ్లు గడుస్తున్నా పనులు చేపట్టలేదు. ప్రతీయేడు వర్షాకాలంలో కొన్ని లక్షల రూపా యలు ఖర్చు చేసి మరమ్మతులు చేపడుతున్నారే తప్పా.. శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవలే కురిసిన వర్షాలకు మోకాలు లోతు గుంతలు ఏర్పడడంతో.. ఆ గుంతల్లో వాహనాలు ఇరుక్కుని ప్రజలు తీవ్ర ఇబ్బంద ులకు గురయ్యారు. అల్లిపూర్ నుంచి కొత్తూరు వెళ్లే బైపాస్ రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణికులు తరచూ ప్రమా దాలకు గురవుతున్నారు. కాగా ఈ గుంతలను తప్పించ బోయి ఓ లారీ డ్రైవర్ ఇటీవలే విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. తృటిలో పెను ప్రమాదం తప్పింది. వర్షాకాలం వెళ్లే వరకు అడపాదడపా కార్యక్రమాలు చేపడుతూ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఫోటోలు దిగి ప్రచారాలు చేసుకుంటున్నారే తప్పా.. శాశ్వత పరిష్కారం చూపట్లేదని.. ఇప్పటికైనా స్పందించి తక్షణమే నిధులను సద్వినియోగపరుచుకొని అవ సరం ఉన్న చోటనే రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం

జిల్లా ఉన్నతాధికారుల మేరకు తక్షణ మరమ్మతుల కార్యక్రమాలను చేపట్టాం. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. గతంలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి దాపురించింది.

- మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్

నారాయణరావు సాహితీ సేవకు గౌరవ డాక్టరేట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎస్‌వీ ఫౌండేషన్ చైర్మెన్ మోటూరి నారాయణరావు సామాజిక సాహిత్య సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. శనివారం సికింద్రాబాద్‌లోని అమ్‌శ్రీ టవర్స్‌లో హెచ్ఎస్‌సి యూనివర్సిటీ ఆధ్వర్యంలో బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్ చేతులమీదుగా గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు వెలుగు సాహిత్య వేదికలో కొన్నేండ్లుగా చేస్తున్న అక్షర సేద్యానికి గుర్తింపుగా, ఇటివలే పటాన్‌చెరులో జాతీయ స్థాయిలో 8 రాష్ట్రాల నుంచి దాదాపు 800మంది కవులను ఒక వేదికపైకి చేర్చి జాతీయ సాహిత్య సంబరాలను నిర్వహించిన కృషికి ఫలితంగా, శేరిలింగంపల్లి కేంద్రంగా 2010 నుంచి ఎస్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవలను చేస్తున్న సేవా కార్యక్రమాలకు నిదర్శనంగా, నిరంతరం తెలుగు వాకిట సిరి మల్లె పువ్వులు పూయిస్తూ నిస్వార్థ సాహిత్య యజ్ఞం చేస్తూ మాతృ భాషా పరిమళాలను దశదిశలా వ్యాప్తి చేస్తూ జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో తెలుగు వెలుగులను ప్రసరింపజేస్తున్న తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎస్ వీ ఫౌండేషన్ చైర్మెన్‌గా మోటూరి నారాయణరావు ఉన్నారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ.. తెలుగు వెలుగు సాహిత్య వేదికకు, గత రెండున్నర దశాబ్దాలుగా తనలోని జర్నలి స్టుకు, 15ఏళ్లుగా నిర్వహిస్తున్న సామాజిక సేవలకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానన్నారు. తన ఎదుగుదలకు తోడ్పడిన తల్లి శేరిలింగంపల్లికి, తనను హత్తుకున్న పటాన్‌చ రుకు తనతోటి జర్నలిస్టు మిత్రులకు, సాహితీ మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థి సంఘాలు పాఠశాల్లోకి రావొద్దనే సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబీవీల్లో, మోడల్ స్కూల్స్‌లోకి డిఈఓ అనుమతి లేకుండా విద్యార్థి సంఘాలు, మీడియా లోపలికి రావడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. సమస్యలు పరిష్కారం చేయకుండా.. విద్యార్థి సంఘాలు, మీడియా రావొద్దని నోటిలివ్వడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేయలేదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుండా.. ప్రశ్నించొద్దని నిర్బంధం చేయడం సరికాదన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై 48 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ యూనిఫామ్ నోట్ బుక్స్ ఇవ్వలేదన్నారు. ఆశ్రమ పాఠశాలలో, కెజీబీవీల్లో పాఠ్య పుస్తకాలు రాలేదన్నారు. కాస్మోటిక్ చార్జీల ఊసే లేదన్నారు. మధ్యాహ్నం భోజనం నిధులు లేవు, టీచర్ పోస్టులు భర్తీ లేదు.. ఇన్ని సమస్యలు ఉంటే పరిష్కారం చేయకుండా సమస్యలు గురించి తెలుసుకోని పోరాడేవారిని లోపలికి రావొద్దని ఆంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. సాక్షాత్తు సీఎం మనుమడే గచ్చిబౌలి బాలికల పాఠశాల గురించి వివరించి.. టాయిలెట్స్ లేకపోవడంతో కొన్ని నిధులు పెట్టి మరమ్మతులు చేశాడన్నారు. కేజీబీవీలను కళాశాలకు అఫ్ గ్రేడ్ చేసి కనీసం భవనాలు లేకుండా పాఠశాలలోనే తరగతులు, డార్మెటరి నిర్వహిస్తున్నా.. ఎక్కడా కూడా ఎందుకు పర్యటించలేదని దేవసేనను ప్రశ్నించారు. 24 వేల టీచర్స్ పోస్టులు భర్తీ లేదు, 30 లక్షల మందికి మధ్యాహ్న భోజనం నిధులు పెంచలేదు, కెజిబివిలలో సరైన సదుపా యాలు లేవన్నారు. మన ఊరు-మన బస్తీ-మన బడి పేరుతో వచ్చిన నిధులు గుత్తేదారులు యధేచ్ఛగా దోచుకుంటే చోద్యం చూస్తున్నారే తప్పా.. కనీసం విచారణ కూడా లేదన్నారు. విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన తక్షణమే మన ఊరు, మనబస్తీ, మన బడి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలన్నారు. పాఠశాలల్లోకి రావొద్దనే సర్క్యులర్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశా రు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి రాజేష్,చంద్రవర్ధన్, హరీష్, దేవరజ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం సమావేశానికి హాజరైన పట్నం మాణిక్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలంలోని ఫసల్వాది గ్రామంలో నూతనంగా ఏర్పడిన మత్స్య శాఖ పారిశ్రామిక సంఘం సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం హాజరై.. నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం సభ్యులు ఆయన్ను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. మత్స్యశాఖ పారిశ్రామిక సంఘానికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులతో పాటు గ్రామ మచ్చ శాఖ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జీ.ఓ 46 ప్రకారమే పోస్టులు భర్తీ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జీ.ఓ నెం 46 ప్రకారం నోటిఫికేషన్లలో ఇచ్చిన విధంగా టీఎస్ఎస్పీ పోస్టులను భర్తీ చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు ఎమ్మెల్యే మాణిక్‌రావుకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. జీ.వో నెంబర్ 46తో ఏకీభవిస్తున్నా మని.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం వారికి మెమోరండం అందజే శారు. కొందరు కావాలని జీ.వో నెంబర్ 46కి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, సంగారెడ్డి అభ్యర్థులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి



- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్, సామాజిక ఉద్యమ నాయకులు అనంతయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడంతో పాటు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని వెంటే బర్తరఫ్ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, సామాజిక ఉద్యమ నాయకులు ఎం. అనంతయ్య డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళలపై లైంగిక దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న దారుణమైన ఘటనలను నిరసిస్తూ సంగారెడ్డిలోని మహనీయుల విగ్రహాల వద్ద ప్లకార్డ్స్ పట్టుకొని శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలల నుంచి మణిపూర్ రాష్ట్రం అల్లర్లతో మంటల్లో తగలబడి పోతుంటే కేంద్ర మోడీ సర్కార్, ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కుకి తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడి హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నదన్నారు. మూడు నెలలుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ప్రధాని మోడీ విదేశీ యాత్రలకు ప్రాధాన్యం ఇస్తున్నారే తప్పా, అల్లర్లను అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. 36 లక్షల జనాభా గల మణిపూర్ రాష్ట్రంను రక్షించలేని బీజేపీ డబుల్ ఇంజన్ సర్కర్.. 142 కోట్ల జనాభా కలిగిన దేశాన్ని ఎలా కాపాడుతుందని ఎద్దేవా చేశారు. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఇలాంటి మతోన్మాద దుర్మార్గాలే ఉంటాయన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలకు పూర్తి బాధ్యత కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభు త్వాలదే అన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని.. శాంతి నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామజిక సంఘాల నాయకులు సంగమేశ్వర్, ఎర్రోళ్ల పోచన్న, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, నాయకులు మల్లేశం, మహేష్, గంగారం, ఆనంద్, రాజశేష్, అనిల్, బాలరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అంబర్‌సింగ్‌కు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఐదేండ్లపాటు విధులు నిర్వహిం చిన కానిస్టేబుల్ అంబర్‌సింగ్ అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో.. పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనకు శనివారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఇటు ప్రజల మన్ననలతో పాటు అటు చురుకైన ఉద్యోగిగా పోలీస్ శాఖ తరపున ఆయన గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా అంబర్‌సింగ్ మాట్లాడుతూ.. ఐదేండ్ల తన విధి నిర్వహణలో జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీఐ, ఎస్ఐ, ఏఎస్ఐలు, తనతోటి పోలీస్ సిబ్బంది సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశానన్నారు. సిబ్బంది అందించిన సహకారం జీవితంలో మరువలేనిదన్నారు. వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి శాలువలతో సన్మానించిన పోలీస్ సిబ్బందికి అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులకు, విద్యార్థి సంఘాలకు, ప్రజా సంఘాలకు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సై కోటేశ్వరరావు రిలీవ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుందర్ రాజ్, హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన పండిత్, రైటర్ ప్రతాప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు











నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని ఎల్గోయి గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా ఇంతేశేవాలి దర్గా భక్తులతో కిక్కిరిసిపోయింది. రేజింతల్, పొట్టిపల్లి, మొలకలపాడు, బర్దిపూర్, జహీరాబాద్‌తో ఎల్గోయి గ్రామానికి చెందిన హైదరాబాద్‌లో నివాసం ఉండే భక్తులు రావడంతో ఎల్గోయి గ్రామం భక్తిపారవశంతో మునిగిపో యింది. భక్తులు లాల్ సాబ్, హిమము కసిం, జుల్ఫకరి, సిద్ది సాహెబ్ పీర్లను సందర్శించి దట్టీలు సమర్పించి వడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్‌లు పీర్లను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో సవీడి వద్ద మహిళలు కోలాటలు, ఆశన్న ఉషన్న పాటలు, పురుషులు అలౌ పాటలతో హెూరెత్తించారు. డప్పు చప్పుళ్ళ మధ్య పీర్లను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. దర్గ వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, ఎంపీటీసీలు సంగీత- గుండప్ప, విజేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, కేతకి ఆలయ చైర్మన్ వెంకటేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండలంలో మోహరం వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు మజీదుల వద్ద ఆటపాటలు నిర్వహించి.. శనివారం రాత్రి మూడు గంటల నుండి తెల్లవారుజామున వరకు పీర్లను వీధుల గుండా డప్పు చప్పుళ్ళ మధ్య ఆటాపాటలతో ఊరేగించారు. ఉసిరిక్కపల్లి, పల్వట్ల, దరఖాస్తుపల్లి గ్రామాలకు చెందిన పీర్లు గతాపూర్ శివారులో కలుసుకొని.. నాలుగు గ్రామాల ప్రజలు ఆటపాటలతో సంబురాలు జరిపారు. ఈ నృత్యాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. గౌతపూర్ గ్రామ సర్పంచ్ మహమ్మద్ కయ్యుమ్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయా గ్రామాల వారు మొక్కులు తీర్చుకున్నారు.

పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యంగా మండల కేంద్రమైన పుల్కల్‌లో 35 అడుగుల భారీ పీరిని పలు రకాల పూల మాలలతో, నూతన దట్టీలతో సుందరంగా ముస్తాబు చేసి.. డప్పు వాయిద్యాలతో, ఆటా పాటలతో అన్ని వర్గాల ప్రజలు కలిసి వీధుల గుండా తిప్పారు. కులమతాలకు అతీతంగా పురుషులకు సమానంగా మహిళలు కూడా పాటలు పాడు తూ ఆల్వా ఆడారు. మైనార్టీ యువకులు షర్బత్ కేంద్రాలను ఏర్పాటు చేసి పంచిపెట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు.

మనూర్ : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మొహరం పండుగ ఘనంగా జరిగింది. త్యాగానికి ప్రతీకగా కులమతాలకు అతీతంగా ఈ పండుగను జరిపారు. ఆయా గ్రామాల ప్రజలు పీర్ల వద్ద తమ మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం అందరూ పాటలు పాడుతూ ఆల్వా ఆడారు.

గుమ్మడిదల : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా మొహరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లి పీర్లతో అలై బలై ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఆల్వా చుట్టుముట్టు దూలా ఆటపాటలు.. హారతి ఆశన్న, ఉషన్న అన్నదమ్ములంటూ వివిధ రకాల పాటలతో ఉత్సవాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, హిందూ, ముస్లింలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఝరాసంగం

మైనార్టీ ఫంక్షన్ హాల్‌కు రూ 20 లక్షలు మంజూరు

శంకుస్థాపన చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట : చేగుంట పట్టణ ముస్లిం మైనార్టీలకు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేసినట్లు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. చేగుంట పట్టణ కేంద్రంలో శనివారం ఆయన పర్యటించారు. ముస్లిం మైనార్టీ సోదరులు ఫంక్షన్ హాల్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మెదక్ ఎంపీ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. స్టేషన్ రోడ్‌లో ఉన్న బాలాజీ వెంచర్ పక్కన ముస్లిం మైనార్టీ ఫంక్షన్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ అలీ, మైనార్టీ మండల నాయకులు సాబీర్, పట్టణ అధ్యక్షులు రఫిక్, నాయకులు సయ్యద్ ఓసమ్, షకీల్, రహీం, అబ్దుల్ హఫీజ్, హర్షత్, నయీమ్, కాలేత్, ఖలీల్, ఇమ్రాన్, ముజ్జు, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ వీధిలో మాజీ చైర్మెన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ పర్యటన



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలోనీ 27వ వార్డు గోల్కొండ వీధిలో కౌన్సిలర్ కసాపురం మధు, కిరణ్ అధ్వర్యంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ పర్యటించారు. వార్డులో కలియ తిరుగుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న సొన్నైల పరమేశ్వర్, రాజంపేట కిషన్ నర్సుపల్లీ ప్రసాద్ ఇండ్లను పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారితో ముత్తాయికోట మాజీ సర్పంచ్ కిరణ్ గౌడ్, బీఆర్ఎస్వీ పట్టణ కార్యదర్శి కసాపురం కిరణ్, వార్డు సభ్యులు సోన్నాయిల పరమేశ్వర్, రాజంపేట కిషన్, నర్సుపల్లీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో బోరు

నవతెలంగాణ-నిజాంపేట



మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ రోహిత్ రావు సహకారంతో నిజాంపేట మండల కేంద్రంలోని 6వ వార్డులో బోరు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ఓ సభ్యులు మాట్లాడుతూ మైనంపల్లి రోహిత్ రావ్ బోరు వేయిస్తున్నందుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోహిత్ రావ్ సేవలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు మెంబర్ దేవుని రాజు , ఎం, ఎస్ ఎస్ ఓ సభ్యులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జాల శ్రీకాంత్, బక్కోళ్ల బాగులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఖాళీ స్థలాలలో చెత్త వేస్తే జరిమానా

మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న చెత్తను పారవేస్తే జరిమానా విధించడం జరుగుతుందని, చెత్తను మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు సూచించారు. పట్టణంలోని 30వ వార్డులో ఓపెన్ ప్లాట్‌లలో వేసిన చెత్తను జెసిబి, దోజర్ల సహాయంతో తొలగించారు. జరుగుతున్న పనులను స్థానిక వార్డు కౌన్సిలర్ ఫాతిమా బేగం-వజీర్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్‌లు, కవర్‌లను, చెత్తను ఖాళీ స్థలాలలో వేస్తే దోమలు వృద్ధి చెంది అనేక రకాల రోగాలు రావడానికి అవకాశం ఉంటుందన్నారు. దుర్వాసన కూడా వచ్చే అవకాశం ఉంటుందని, తమ ఇంటి ముందుకు వచ్చే వాహనాలకే చెత్తను వేరుచేసి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్‌పెక్టర్ మాధవి మైకు ద్వారా వార్డుల్లో పర్యటిస్తూ ఖాళీ స్థలాలలో చెత్తను వేయవద్దని ప్రజలను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోయిజ్, జవాన్ శంకర్, సిబ్బంది హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన పిట్టల కృష్ణ పూరిగుడిసె ఇటీవల దగ్ధమైంది. విషయం తెలుసుకున్న భాను ప్రసాద్ శనివారం పిట్టల కృష్ణ కుటుంబానికి రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను, వంట సామాగ్రిని, బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, వార్డు సభ్యులు శోభన్, శీల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మర్కుక్

సీఎం సహాయ నిది పేదలకు వరమని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి గణేష్ కు సిఎం సహాయనిధి రూ. 50.వేల చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు.

ప్రమాదాల నివారణకు హెల్మెట్ల పంపిణీ

నవ తెలంగాణ -దుబ్బాక



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు లేకుండా ప్రయాణించడం వల్ల జరుగుతున్న ప్రమాదాల్లో చాలా మంది గాయాలబారిన పడడమే కాకుండా కొంతమంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని మన కోసం-కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కోసమే తాను ఉచిత హెల్మెట్లను పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీఐ కార్యాలయంలో సీఐ మున్నూరు కృష్ణ, ఎస్ఐ వి.గంగరాజు, బత్తుల మహేందర్ (సీఐ గా పదోన్నతి పొందారు)తో కలిసి దుబ్బాక పోలీసు స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తమ ఆరోగ్యంతో పాటు కుటుంబ రక్షణ కోసం హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని కోరారు.అనంతరం సీఐ కృష్ణ,ఎస్ఐ లను శాలువాలు కప్పి సన్మానించారు.రఘోత్తంపల్లి సర్పంచ్ దేవిరెడ్డి,వ్యాపారవేత్త కూర వేణు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, కెఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మోహన్ రెడ్డి,పర్శరాములు,శేఖర్ అనిల్,నరేష్,ఏఎస్ఐ వహీద్ పాషా,హెడ్ కానిస్టేబుల్ హరి సింగ్,పోలీసు సిబ్బంది,ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కత్తి కార్తీక బృందం



నవ తెలంగాణ దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో దేవిగారి శిరీష అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో “టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ” కర్నల్ శ్రీనివాసరావు, కొత్త దేవి రెడ్డి(దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్), పారా యాదగిరి, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండ

నవతెలంగాణ-తొగుట



నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండ గా ఉంటుందని మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. శనివారం మండలం లోని ఘనపూర్ గ్రామంలో గత 20 రోజుల క్రితం మరణించిన మరుపల్లి భైరగౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కుంటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించమన్నారు. నిరుపేద కుటుంబాలకు ఎల్ల వేళల కాంగ్రెస్ పార్టీ సహకారంతో అండగా ఉంటా మని తెలిపారు. వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుంబాల రవి, గొట్టం లింగం, గుర్రం తిరుపతి రెడ్డి, రాజగౌడ్, కనకమ్ గౌడ్, పర్శా గౌడ్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలో ఇటీవలే హెూటల్ యజమాని తోట మురళీ అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం హెూటల్ యూనియన్ సభ్యులు వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెూటల్ యూనియన్ సభ్యులు రాజమ్మద్, కోల రాజు గౌడ్, కోల ప్రభాకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి పూజలు

నవతెలంగాణ-కొల్చారం

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే కరువు అనేది లేకుండా పోయిందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్చారం గ్రామ శివారులోని కోతుల చెరువు అలుగును పరిశీలించిన ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ యజ్ఞ యాగాలు చేయడంతోనే కరువు తరలిపోయి నాటి నుంచి నేటి వరకు సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. దీంతో ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు నిండి అలుగులు పారడం, రైతులు హర్షం వ్యక్తం చేయడం తమకు సంతోషంగా ఉందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సస్యశ్యామలంగా పంటలు పండుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ 14 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో తొమ్మిదిన్నర ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా పరిపాలన చేస్తున్న క్రమంలో ఏ ఒక్క రోజు కూడా కరువు అనేది లేకుండా సమృద్ధిగా వర్షాలు కురిశాయన్నారు. అందుకోసం భగవంతుని ఆశీస్సులు సీఎం కేసీఆర్‌కు మరింతగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్, ఉప సర్పంచ్ చెన్నయ్య, మాజీ మండల అధ్యక్షుడు దేవన్నగారి శేఖర్, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్ గౌడ్, కారోబార్ వడ్ల ప్రభాకర్, నాయకులు చంటయ్య కృష్ణ, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-కౌడిపల్లి

గడిచిన వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని చెరువులు కుంటలు జలకలతో నిండగా, చెరువులు కుంటలు అలుగులు పారుతుండడంతో మండల కేంద్రమైన కౌడిపల్లిలో మినీ ట్యాంక్ బండ్‌గా రూపుదిద్దుకుంటున్న పెద్ద చెరువులో గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌడిపల్లి, కొల్చారం మండలాలలోని చెరువులను సందర్శించి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు రైతులకు వానాకాలం సీజన్ సంబంధించి సాగునీటికి కొదవలేదని రైతులందరూ సుఖశాంతా సంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు అనంతరం మండల కేంద్రమైన శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్త జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి కౌడిపల్లిలోని ఆయన స్వగృహంలో కేక్ కట్ చేసి నవీన్ గుప్తకు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. నవీన్ గుప్తా నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని దీవించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్. నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్ గౌడ్ . వైస్ ఎంపీపీ నవీన్ గుప్త. మహమ్మద్ నగర్ సొసైటీ వైస్ చైర్మన్ చిన్నం రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నవీన్ రావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేశం, ముదిరాజ్ నాయకులు డాక్టర్ దుర్గేష్. కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రాకేష్ గౌడ్, సాలె శ్రీనివాస్, కొల్చారం పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షుడు గౌరీ శంకర్ . పాల్గొన్నారు.

త్యాగాలకు ప్రతీకగా మొహర్రం పండుగ



నవతెలంగాణ-నార్సింగి

మొహర్రం పండగ నేపథ్యంలో శనివారం ఆషుర (10) రోజు కావడంతో నార్సింగి పట్టణంలో పీర్ల పండగ ఘనంగా జరిగింది. తెలంగాణ సంస్కృతి గంగా-జమునా ప్రతీకగా హిందువులు ముస్లింలు ఐక్యతగా పండగలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా పండగ వాతావరణం కనిపించింది. పీరీలను మండల వ్యాప్తంగా ఊరేగిస్తూ, మొక్కులు చెల్లిస్తూ పండుగను చేసుకున్నారు. పీరీల ఊరేగింపులో మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, పార్టీ నాయకుడు సిద్ధు, మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, వార్డు సభ్యుడు ఎండీ ఫరీద్, ఎస్ఎంసి చైర్మన్ బాఖర్ పాషా, పీరీల నిర్వాహకులు లాయఖ్ పాషా, ముజీబ్, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పీర్ల పండగ తెలంగాణ సంస్కృతి గంగా-జమునకు ప్రతీకమని, మతాల కన్నా మానవత్వం గొప్పదని, కొన్ని మతతత్వ శక్తులు మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. మతతత్వ శక్తుల ఆగడాలు తెలంగాణలో సాగవని, పరమత సహనంలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పండుగ సందర్భంగా దేవుడు అందరినీ చల్లగా చూడాలని కోరుకుంటున్నామన్నారు.

పీర్ల ఊరేగింపులో మీర్ గాయాసుద్దిన్



ముస్లిం సోదరులు నిర్వహించే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టీ.ఆర్.వీ.ఎస్) మెదక్ జిల్లా అధ్యక్షులు మీర్ గయాసుద్దిన్ అన్నారు. పీర్ల పండగ సందర్భంగా నార్సింగి మండలంలో జరిగిన పీరిల ఊరేగింపు లో మీర్ గయాసుద్దిన్ పాల్గొన్నారు. నాటి కాలంలో ఇమామ్ హుసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగుతుందన్నారు. ‘పీర్ల పండుగ” పేరుతో తెలంగాణలో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలుస్తుందన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రంలోనీ గాంధీ విగ్రహం వద్ద శనివారం ఘనంగా మొహర్రం పండుగను ముస్లిం సోదరులు ఐకమత్యంతో నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా మొహర్రం పండుగను నిర్వహించుకుంటారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా జిల్లా అధ్యక్షులు అబ్దుల్ పాషా, బాబు అజీజ్ మియా, మహమ్మద్ ఖాసిం, సర్దా, అబ్దుల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-వెల్దుర్తి : మండల వ్యాప్తంగా ఘనంగా ముస్లిం సోదరులు శనివారం మొహర్రం పండుగను నిర్వహించారు. గత వారం రోజుల నుంచి పీర్లను నడిబొడ్డున పెట్టి పూజలు నిర్వహించారు. హిందూ ముస్లిం సోదరులు ఐక్యంగా సోదర భావంతో అలాయ్ బలైగా ఉండే పండుగ ఒక మొహరం పండుగన్నారు. పీర్ల వద్ద ఊదు వేస్తూ పెద్ద ఎత్తున హిందువులు పాల్గొనడం మొహరం ప్రత్యేకత. అసైదుల హారతి కాళ్ల గజ్జల గమ్మతి అని నినాదంతో పిల్లల్ని ఎత్తుకొని హిందువులే ఆటపాటల ద్వారా తరలివెల్లి చెరువులో నిమజ్జనం చేశారు.





మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

నవ తెలంగాణ-నర్సాపూర్





ఎంతో పవిత్రమైన మొహరం పండుగను నర్సాపూర్ పట్టణంలో శనివారం ముస్లిం మైనారిటీలు ఘనంగా నిర్వహించారు. మొహరం పండుగ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో పలు మసీదుల్లో పీర్లను ప్రతిష్టించి ప్రార్థనలు చేసిన అనంతరం పీర్లను ఊరేగింపుగా కొనసాగించారు. ఈ ఊరేగింపులో ఎమ్మెల్యే మదన్ రెడ్డి తో పాటు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం మసీదులో ప్రతిష్టించిన పీర్లకు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో మొహరం పండుగను నిర్వహించుకోవడం అభినందనీయమని వారు గుర్తు చేశారు. ఈ పండుగను హిందూ ముస్లింలు కలిసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వారు సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మాచునూరి రాజు యాదవ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ ,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల అశోక్ గౌడ్, నాయకులు పంబల్ల బిక్షపతి, నాగేష్, శివకుమార్, సూరారం నర్సింలు, సాగర్, ఆంజనేయులు గౌడ్, రాకేష్ గౌడ్, జ్ఞానేశ్వర్, సాగర్, రాకేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-టేక్మాల్



మొహరం పండుగ సందర్భంగా టేక్మాల్‌లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సందడి చేశారు అంతకుముందు ఆయన పీర్లను సందర్శించి మొక్కులు చెల్లించి దట్టీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహరం పండుగను కుల మతాలకతీతంగా నిర్వహించుకునే అతి ముఖ్యమైన పండగలలో మొహరం ఒకటని గుర్తు చేశారు. పంటలు సమృద్ధిగా పండి ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా చూడాలని లాల్ సాబ్ పెద్ద పేర్లకు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ ఎంపీపీ చింత స్వప్నరాజ్ మాజీ ఎంపీటీసీ సిద్దన్న టేక్మాల్ సర్పంచ్ సుప్రజా భాస్కర్, ఎల్లంపల్లి సర్పంచ్ సత్యనారాయణ పాల్వంచ సర్పంచ్ శివకుమార్, కొండి మహేందర్ సలీంలు పాల్గొన్నారు.



నర్సాపూర్ ఎమ్మెల్యేకు చుక్కెదురు

కొల్చారంలో అడ్డుకున్న యువకులు

నవతెలంగాణ-కొల్చారం



నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డికి శనివారం చుక్కెదురైంది. వర్షాల నేపథ్యంలో చెరువులు కుంటలను పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కొల్చారం గ్రామ యువకులు అడ్డుకున్నారు. మండల కేంద్రం కొల్చారం బస్ స్టాండ్ నుంచి అంసాన్ పల్లి వెళ్లే రహదారి తీవ్రంగా గుంతల మయం కావడంతో ఈ మార్గం గుండా వెళ్లే వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ఎన్నికల సమయంలో డివైడర్, బటర్ ఫ్లై లైట్లతో కూడిన రోడ్డును ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే అనుచరులు, వ్యక్తిగత సిబ్బంది యువకులను పక్కకు నెట్టేసి వెళ్ళిపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతులను అణగ తొక్కుతున్నారని యువకులు ఆరోపించారు. వచ్చే ఎన్నికలలోపు రోడ్డును బాగు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు సార భూమేష్, చౌరిగారి భాస్కర్, తదితరులు ఉన్నారు.

బాధితురాల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ





నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ మాజీ పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం చేగుంట పట్టణ కేంద్రంలో నివాసం ఉంటున్న నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, ఈ ఆపద వచ్చినా అందుబాటులో మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తాడెం వెంగళరవు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సర్పంచి భర్తకు పరామర్శ

చేగుంట ఉమ్మడి మండలంలోని పోతాన్ పల్లి గ్రామ సర్పంచి కారింగుల సంతోష భర్త సిద్ధి రెడ్డి కి వారం రోజుల కిందట హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం పరామర్శించి, వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ ఆక్సిడెంట్ అయిన విషయం తెలుసుకొని వారిని కూడా పరామర్శించారు. మొహరం పండుగ సందర్భంగా మైనారిటీల ఆహ్వానం మేరకు మసీదును సందర్శించిన తర్వాత పీర్ల దగ్గరికి వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, చేగుంట మండల పార్టీ అధ్యక్షుడు తాడెం వెంగళరావు, చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, మాజీ టెలికం బోర్డు సభ్యులు తీగల వేణుగోపాల్ శర్మ, పోతాన్ పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ హెూలియా నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

ఆర్థిక సాయం అందజేత, త్వరలోనే రోడ్డు బాగు చేస్తాం

శివంపేట ఎంపీపీ హరికృష్ణ

నవతెలంగాణ-వెల్దుర్తి



గత నాలుగు రోజుల క్రితం చిన్నారి అక్షర మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట ఎంపీపీ హరికృష్ణ చిన్నారి తల్లిదండ్రులను శనివారం పరామర్శించారు. మండల పరిధిలో మహమ్మద్ నగర్ తండా పంచాయితీ పరిధిలో పెద్దమ్మ గడ్డ తండాకు చెందిన చిన్నారి అక్షర తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారికి ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తాండాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. మహమ్మద్ నగర్ తండాలో రోడ్డు వేయడానికి నిధులు మంజూరయ్యాయన్నారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేక రోడ్డు వేయలేదన్నారు త్వరలోనే రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మెదక్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, స్థానిక సర్పంచ్ సుజాత పెంట్యా నాయక్ అందుగులపల్లి నాయకులు మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో శనివారం తెల్లవారు జామున సిఐ లక్ష్మీ బాబు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి ధ్రువపత్రాలు లేని 18 వాహనాలు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. శాంతి భద్రతలపై ప్రజలకు విశ్వాసం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి, రామాయంపేట ఎస్సై రంజిత్, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, నిజాంపేట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల డిమాండ్లు పరిష్కరించాలి

మున్నూరు కాపు సంఘం నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్ : మున్నూరు కాపుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మున్నూరు కాపు సంఘం నాయకులు కోరారు. శనివారం సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మున్నూరు కాపు సంఘం నాయకులు నర్సాపూర్‌లో బహిరంగ లేఖను ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు సంగసాని సురేష్ , శంకర్, బాల్రాజ్, సతీష్, యాదయ్య, వెంకటేష్, ప్రశాంత్, గౌతమ్, శివ, సంజయ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు అభినందన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో పని చేస్తూ ఉత్తమ ఫలితాల కోసం పని చేస్తు ఆదర్శంగా నిలిచిన ఉద్యోగులకు శనివారం హుస్నాబాద్ ఆర్టీసీ డిపో లో మేనేజర్ అభినందన సభ ఏర్పాటు చేసి సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం విధి నిర్వహణలో ఉత్తమ ఫలితాలను తీసుకురావడం సహించదగిన విషయమన్నారు. నిబద్ధతకు అంకిత భావంతో కూడిన ఆర్టీసీ ఉద్యోగుల కర్తవ్య నిర్వహణ ఎంతో సంస్థకు ప్రయోజనకరమన్నారు. భవిష్యత్తు కాలంలోనూ సంస్థ అభ్యున్నతి ప్రతిష్ఠ కోసం మరింత ఉత్సాహంతో పనిచేసి ఉత్తమ ఫలితాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిండెంట్ జి శ్రీధర్, ట్రాఫిక్ ఇంచార్జి ఎస్ నరసయ్య , ఎంఎఫ్ డి సామ్యూల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



8వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్స్ పోటీలకు వెళ్లిన క్రీడాకారులు



నవతెలంగాణ - సిద్దిపేట: హైదరాబాదులోని హెచ్ వి ఎస్ స్విమ్మింగ్‌పూల్‌లో 8వ తెలంగాణ సబ్-జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2023 పోటీలకు సిద్దిపేట జిల్లా నుంచి క్రీడాకారులను తీసుకువెళ్తున్నట్టు సిద్దిపేట స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 29, 30 తేదీలలో రెండు రోజులపాటు పోటీలు ఉంటాయని తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో పాల్గొనడానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు వచ్చినట్టు తెలిపారు. పోటీలతో పాటు, రాష్ట్రస్థాయి ఎంపికలు కూడా ఉంటాయని అన్నారు. మంత్రి హరీష్ రావు సహకారంతో ఏర్పాటు చేసుకున్న సిద్దిపేటలోని స్విమ్మింగ్ పూల్ లో జిల్లా క్రీడాకారులు శిక్షణ పొందారని తెలిపారు. స్విమ్మింగ్ పూల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా క్రీడా శాఖ అధికారి నాగేందర్ లు క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

జిల్లా అంతటా చేపల పంట

- చేతికందిన కొర్రమీను
- లోకల్ చేపలకు పెరిగిన ఆదరణ
- జిల్లా జలాశయాలు, చెరువు, కుంటల నిండా చేపలు
- సిద్దిపేట, గజ్వేల్ చేపల మార్కెట్లు నిండా జనరద్దీ





నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో అన్నీ చెరువుల్లో చేపల పంట పండింది. దీనికి తోడు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ, రుణాలు, మార్కెటింగ్ సదుపాయం, సమీకృత చేపల మార్కెట్, బీమా, ప్రత్యేక శిక్షణ ప్రోత్సాహంతో మత్స్యకార కుటుంబాల్లో వెలుగులు నిండి నీలి విప్లవం వచ్చింది. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో ఏడేండ్లలో జిల్లాలో మత్స్య ఉత్పత్తి రెట్టింపైంది. దీంతో మత్స్యకారులు చేపల పెంపకంపై ఆసక్తి పెరిగింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం జలాశయాలు, ప్యాకేజీ ద్వారా చెరువులు, కుంటలలో పుష్కలంగా నీళ్ళు వచ్చి చేరాయి. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో ఉచితంగా చేప పిల్లలు వేయడంతో మత్స్యకారులకు చేతినిండా పని దొరికింది. అటు కాలం అనుకూలించి సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి. ఇటు కాళేశ్వరంతో చెరువు, కుంటలలో గోదావరి జలాలు నింపడంతో యేడాది పొడవునా చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారిపోయాయి. నీటి వనరుల లభ్యత సద్వినియోగంతో రైతులకు సాగునీరుతో పాటు మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తున్న వైనంపై ప్రత్యేక కథనం. చెరువుల్లో నీళ్లు లేవు.. కరెంటు లేదు.. వంటలు పండలేదు.. చెరువుపై ఆధారపడిన కుటుంబాల జీవన పరిస్థితి దయనీయం.. ఇది ఒకప్పటి దుస్థితి. ఇప్పుడు భిన్నంగా మారింది. ఎక్కడా చూసినా చెరువుల నిండా నీళ్ళు .. 24 గంటలు కరెంటు, పుష్కలంగా రెండు పంటలు పండుతున్నాయి. వీటికి తోడు చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయి. అప్పుడు చెరువుల్లో నీళ్ళు లేక కూలీనాలీ పనులకు పోయి జీవనం సాగించిన కుటుంబాలు నేడు జీవన ప్రమాణం పెరిగి ఆనందంగా జీవిస్తున్నాయి.

మన చేపలు మనకే...

ఐదేండ్ల కాలంలో వర్షాలు పుష్కలంగా కురవడంతో చెరువులన్నీ నిండి అలుగుపోస్తున్నాయి. తాజాగా చేపలకు మంచి డిమాండ్ వస్తున్నది. దీంతో ప్రజలకు తాజా చేపలు లభించడంతో కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. పలుచోట్ల ఒక్కో చేప కిలో నుంచి 10 కిలోల బరువు ఉన్న లభిస్తున్నాయి. కొంతమంది వ్యాపారులు చెరువుల వద్దే ఒకేసారి చేపలు కొని గ్రామాల్లో తిరుగుతూ విక్రయిస్తూ వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో చికెన్, మటన్ తో పాటుగా చేపలు సండే స్పెషల్ వంటకంగా మారింది. పైగా తాజా చేపలు కావడంతో ఎంతో రుచిగా ఉంటున్నాయని ప్రజలు అంటున్నారు. ఒకప్పుడు సమీకృత మార్కెట్లో పూర్తిగా హైదరాబాద్ నుంచి వచ్చిన చేపలే విక్రయించగా, ప్రస్తుతం స్థానిక చెరువులు, కుంటల నుంచి తెచ్చిన చేపలనే ఎక్కువగా విక్రయిస్తున్నారు. చెరువులు, కుంటల్లో పెరిగిన చేపలు సాధారణ పరిస్థితుల్లో పెరగడంతో ఆ చేపల రుచి మార్కెట్లో దొరికే చేపల కన్నా ఎంతో రుచిగా ఉంటాయి. పైగా ఆరోగ్యానికి మేలు చేస్తాయన్న విశ్వాసంతో లోకల్ చేపలనే తినాలని జనం ఆసక్తి చూపుతున్నారు. కొన్ని చెరువుల్లో 3 నుంచి 10 కిలోల వరకు ఉన్న చేపలు దొరుకుతుండడంతో మత్స్యకారులు, ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

లోకల్ చేపలకు పెరిగిన ఆదరణ

ప్రస్తుతం మాంసం వినియోగం బాగా పెరిగింది. మటన్ కిలో రూ.800 ఉండటంతో చేపలకు డిమాండ్ బాగా పెరిగింది. చికెన్ కిలో 50 నుంచి దొరుకుతున్నాయి. దీంతో చేపలకు ఫుల్ డిమాండ్ పెరిగి చేపల మార్కెట్లో జనం కిక్కిరిస్తున్నారు. గతంలో బయట నుంచి వచ్చే డబ్బాల్లో చేపలు మార్కెట్లో దొరికేవి. కానీ ఇవాళ గ్రామాల్లోని చెరువుల్లో లోకల్ గా పెరిగిన చేపలు దొరకడంతో ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. వర్షాల కారణంగా ఎప్పటిలాగే రొటీన్ మటన్, చికెన్ బదులుగా ఏలాగైనా చేపలు తినాలని జనం ఆసక్తి కనబరుస్తున్నారు. ఇదే క్రమంలో చేప ధరలు కూడా తగ్గిపోవడం జనాలకు కలిసొచ్చి సిద్దిపేట, గజ్వేల్ సమీకృత మార్కెట్ లో గత ఐదు రోజులుగా విపరీతమైన రద్దీ ఉంటు న్నది. స్థానిక ప్రాంతంలోని చెరువుల్లో పట్టిన లోకల్ చేపలు పట్టే గత రెండు, మూడుసార్లు రాత్రిలు లారీలలో లోడ్ దింపారని సిద్దిపేట, గజ్వేల్ మార్కెట్ వర్గాలు తెలిపాయి.

చేతికందిన కొర్రమీను

చేపల ధరలు ఒక్కసారిగా తగ్గాయి. దీంతో చేపల కొనుగోలుకు జనం ఎగబడుతున్నారు. ఒకప్పుడు కొరమీను కిలో రూ.700 నుంచి రూ.800 అట్ టైమ్ రికార్డు ధర పలికితే ఇప్పుడు అదే చేప ధర రూ.450 నుంచి రూ.550 వరకూ చేరింది. కొర్రమీను చేప చేతికందింది, లోకల్ చేపలకు ఆదరణ పెరిగిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే రవ్వ, బంగారు తీగ చేపలు కిలోకు ఏకంగా రూ.120 నుంచి ధర పలికేవి. కానీ ఇవాళ రవ్వలు రూ.50 నుంచి రూ.70 ధర పలుకుతున్నాయి.



ఉచితంగా చేప పిల్లలు.. మత్స్యకారులకు ఆదాయం ఏడేండ్లుగా ప్రభుత్వం జిల్లాలోని చెరువులు, కుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వదిలింది. దీంతో ఆ ప్రాంత ముదిరాజ్, గంగపుత్ర కులస్తులకు తమ కులవృత్తి అయిన చేపలు పట్టడంతో ఆర్థికంగా బలపడుతున్నారు. ప్రత్యేకించి సిద్దిపేట నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 56 మత్స్యకార సొసైటీలు ఉండగా, 3429 మంది మత్స్యకారులు శాశ్వతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట, చిన్నకోడూర్, నంగునూరు మండలాల్లో చిన్న, పెద్ద చెరువుల్లో చేపల పెంపకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం గడిచిన ఏడేళ్లలో ఉచితంగా 2 కోట్ల 79 లక్షల చేప పిల్లలు వదిలి పెంచుతున్నది.

గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లోని చిన్న, పెద్ద చెరువుల్లో చేపల పెంపకానికి ప్రభుత్వం గడిచిన ఏడేళ్లలో ఉచితంగా 4 కోట్ల 22 లక్షల చేప పిల్లలు వదిలి పెంచుతున్నది.

దుబ్బాక నియోజకవర్గ పరిధిలో ఆయా మండలాల్లోని చిన్న, పెద్ద చెరువుల్లో చేపల పెంపకానికి ప్రభుత్వం గడిచిన ఏడేళ్లలో ఉచితంగా 4 కోట్ల 84 లక్షల చేప పిల్లలు వదిలి పెంచుతున్నది.

హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లోని చిన్న, పెద్ద చెరువుల్లో చేపల పెంపకానికి ప్రభుత్వం గడిచిన ఏడేళ్లలో ఉచితంగా 2 కోట్ల 47 లక్షల చేప పిల్లలు వదిలి పెంచుతున్నది.

అలాగే మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట జిల్లాకు చెందిన మండలాల చెరువుల్లో ప్రభుత్వం గడిచిన ఏడేళ్లలో 77.99 లక్షల చేప పిల్లలు వదిలి పెంచుతున్నది.

అలాగే జనగామ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట జిల్లాకు చెందిన మండలాల చెరువుల్లో ప్రభుత్వం గడిచిన ఏడేళ్లలో 2 కోట్ల 97 లక్షల చేప పిల్లలు వదిలి పెంచుతున్నది.

జిల్లా వ్యాప్తంగా 1634 సాగునీటి చెరువులు, కుంటల నీటి వనరుల నీటి విస్తీర్ణం 24914.577 హెక్టార్లు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ భాగంగా నిర్మితమైన మల్లన్న, రంగనాయక, కొండపోచమ్మ సాగర్ జలాశయాలతో మొత్తం నీటి విస్తీర్ణం 9915.4 హెక్టార్లు రావడంతో చేపల పెంపకానికి ఎంతో అనువుగా మారింది. జిల్లాలో మత్స్య శాఖ, చిన్ననీటి వనరుల ఆధారంగా 243 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఈ సంఘాలలో 18500 సభ్యులు సొసైటీ పరిధిలోని చెరువులు, కుంటలలో చేపల పెంపకం, అమ్మకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. అలాగే జిల్లాలో రిజిస్ట్రేషన్ చేయబడిన 38 మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 1851 సభ్యులు ఎండు చేపలు, రొయ్యలు, పచ్చి చేపలు, రొయ్యలు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని ఆయా సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా చెరువులు, కుంటలలో భారీస్థాయిలో చేపలు పెరుగుతుండగా వాటిని పట్టి గజ్వేల్, హైదరాబాద్ మార్కెట్లకు తరలిస్తూ మత్స్యకారులు మంచి లాభాలను గడిస్తున్నారు. వీరంతా చేపలు పడుతూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు.

మంత్రి హరీశ్ ప్రత్యేక చొరవ.. గణనీయంగా పెరిగిన మత్స్య సంపద

ఎప్పటికప్పుడు మంత్రి హరీశ్ ప్రత్యేక చొరవ, మరో వైపు జలాశయాల జిల్లా కావడంతో చేపల ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. కొండ పోచమ్మ సాగర్ ప్రాజెక్టులో 20, 20, 815 రొయ్య పిల్లలను వేయించారు. జిల్లాలో వంద శాతం సబ్సిడీపై చేప పిల్లలు సరఫరా చేస్తూ 2016 - 17 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రతీ యేటా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా వందశాతం రాయితీపై చేప పిల్లలు, రొయ్య పిల్లలు పంపిణీ చేయించి మంత్రి మత్స్య సంపద పెరగడానికి కృషి చేస్తున్నారు. 2023 - 24 సంవత్సరముకుకు గాను సిద్దిపేట జిల్లాలోని 1634 నీటి వనరులతో పాటు రంగనాయక, కొండపోచమ్మ, మల్లన్న సాగర్ జలాశయాలలో 263.78 లక్షల 80-100 ఎం ఎం సైజు కలిగిన చేప పిల్లలు, 164.81 లక్షల 35-40 ఎం ఎం సైజు కలిగిన చేప పిల్లలు ప్రభుత్వమే ఉచితంగా పంపి నీ చేసే పరిలేఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి మత్స్యశాఖకు పంపగా త్వరలోనే ప్రభుత్వ ఆమోదం లభించనున్నది.

నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండలంలోని గౌరారంలో శనివారం నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి హోంశాఖ మంత్రులు మహమూద్ అలీ, మంత్రి హరీశ్‌రావు, జెడ్పీ చైర్మన్ రోజా శర్మ, సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత, కలసి శంకుస్థాపన చేశారు. 7000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 3.86 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అత్యాధునిక టెక్నాలజీ తో పోలీస్ స్టేషన్ నిర్మాణం జరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, శాసనమండలి సభ్యులు డాక్టర్ వి. యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి రాజమౌళి గుప్తా, గజ్వేల్ ఎంపీపీ శ్రీమతి దాసరి అమరావతి మనోహర్, వర్గల్ ఎంపీపీ శ్రీమతి జాలిగామ లతా రమేష్ గౌడ్, ములుగు ఎంపీపీ పెద్దబాలు లావణ్య అంజన్ గౌడ్, కొండపాక ఎంపీపీ రాగ్ల సుగుణ దుర్గయ్య, జెడ్పీటీసీ గజ్వేల్ పంగ మల్లేశం, జెడ్పీటీసీ వర్గల్ మామిండ్ల బాలమల్లు యాదవ్, జెడ్పీటీసీ ములుగు నర్సంపల్లి జయమ్మ అర్జున్, జెడ్పీటీసీ కొండపాక అనంతుల అశ్విని ప్రశాంత్, మండలాల వైస్ చైర్మన్లు మరియు సర్పంచ్‌లు సర్పంచులు, ఉప సర్పంచులు జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఆత్మ కమిటీ చైర్మన్ లు, ఎంపీటీసీ సభ్యులు మరియు కౌన్సిలర్లు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, ప్రత్యేక అధికారి గడ గజ్వేల్ ముత్యం రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్ మహేందర్, గజ్వేల్ ఏసీపీ రమేష్, గజ్వేల్ రూరల్ సిఐ జానకిరామ్ రెడ్డి, గజ్వేల్ సిఐ జాన్ రెడ్డి, తొగుట సీఐ కమలాకర్, ములుగు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రంగాకృష్ణ గౌరారం ఎస్ఐ భాస్కర్, కుకునూరు పల్లి ఎస్ఐ పుష్పరాజ్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన వడ్డూరి రాజలింగం, భైరాం పల్లి గ్రామానికి చెందిన నందన బోయిన శ్రీహరిలు జీవిజ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్, పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భైరాన్ పల్లి గ్రామానికి చెందిన నందన బోయిన శ్రీహరి జీవిజ బిల్డింగ్ పై నుండి ప్రమాదవశాత్తు పడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆతనికి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందించినట్లు ఆయన తెలిపారు.రెండు లక్షల ఎల్ఓసి అందించిన ఆతని ప్రాణాన్ని కాపాడలేకపోయామని ఆతను శుక్రవారం మృతి చెందడంతో శ్రీహరి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించినట్లు ఆయన తెలిపారు.అదే విధంగా బెక్కల్ గ్రామానికి చెందిన వడ్డూరి రాజలింగం అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని పరామర్శించి.6000 ఆర్థిక సాయం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు,నాయకులు ఇమ్మడి భాస్కర్ రెడ్డి,వంగపల్లి భిక్షపతి,ఇమ్మడి నరసింహారెడ్డి,నందన బోయిన వెంకటేష్,చింతల వేణు, ఉదయ్,గొట్టిపర్తి వెంకటయ్య,అజయ్,హేమంత్,బాలు, వడ్డూరి బ్రహ్మచారి,వడ్డూరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామం లో ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను శనివారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పరిశీలించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో నాలుగు మండలాలలో రోడ్లు దెబ్బతిన్నాయని, వాటిని ప్రస్తుతానికి తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్నామని, త్వరలోనే శాశ్వత పనులు పూర్తి చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే తెలంగాణలో ఏనిమిది శాతం చెరువులు ఎక్కువగా పెరిగిందని, ఇది ప్రపంచ రికార్డ్ అని, కృష్ణ,గోదావరి నదులతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని చెరువులను నింపుతున్న ఆనర భగీరథుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, రాంపూర్ సర్పంచ్ దినేష్ తివారి, నాయకులు శివ్వ రాజయ్య,అనిరెడ్డి కనకయ్య, పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ములుగుకు నూతన పోలీస్ స్టేషన్



నవతెలంగాణ-ములుగు

ములుగు నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శనివారం మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మించడం జరుగుతుందన్నారు. ములుగు పోలీస్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.86 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్ విశాలంగా 2 ఎకరాలలో నిర్మించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ ఆధునాతనంగా అత్యద్భుతంగా నూతన టెక్నాలజీతో సుతిలాంగా పోలీస్ స్టేషన్ రెండు ఫ్లోర్లతో నిర్మించడం జరుగుతుందని ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లకు కానిస్టేబుల్ లకు సపరేట్ టేబుల్స్ మరియు కౌంటర్స్ రైటర్ రూమ్, రిసెప్షన్, రికార్డు రూమ్, జిమ్, డైనింగ్ హాల్, మరియు ఉమెన్ రెస్ట్ రూమ్ పోలీస్ సిబ్బంది పై పోర్షన్లో రెస్ట్ రూమ్స్ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన నుండి శాంతి భద్రతలకు పెద్దపీట వేయడం జరిగిందని, తెలంగాణ పోలీస్ దేశంలోనే బెస్ట్ పోలీసుగా పేరుగాంచిందని కొనియాడారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థకు ఎన్నో రివార్డులు అవార్డులు రావడం జరిగిందన్నారు. శాంతి భద్రతల విషయంలో నేరస్తుల విషయంలో తెలంగాణ పోలీసులు ఎన్నో విజయాలు సాధించారని శాంతి భద్రతలు ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పోలీసు వ్యవస్థకు ఆధునికరించి వనరుల సమకూర్చి ఆధునాతనమైన వాహనాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మరియు హైదరాబాద్ నడిబొడ్డున కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఇండియాలోనే నెంబర్ వన్ తెలంగాణ పోలీస్, మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు పోలీసు బడ్జెట్ 9,500కోట్లు కేటాయించడం జరిగిందన్నారు, తెలంగాణలో ఏ సమస్య ఉన్న 24 గంటల్లో పోలీసులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. మరియు ప్రజల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణ గురించి షీ టీమ్స్, భరోసా సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజా శర్మ , శాసనమండలి సభ్యులు డాక్టర్ వి. యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ,పోలీస్ కమిషనర్ శ్వేత అడిషనల్ డిసిపి మహేందర్ ,సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్ష్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ జహంగీర్ ,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా ,మండల ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్ ,కో ఆప్షన్ సలీం ,గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ,వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి ఫాక్స్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ ,వంటి మామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి ,రైతు సమన్వయ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి ,ఎంపీటీసీ నవ్య ,శ్రీ రాజేందర్ రెడ్డి ,ములుగు గ్రామ సర్పంచ్ బట్టు మాధవి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సినారె జయంతి



నవతెలంగాణ-చేర్యాల

దేశానికే గర్వకారణం గా తెలంగాణ సాహితీ పరిమళాలను జగమంతా వ్యాపింప చేసిన అక్షర యోధుడు సి నా రె జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో చేర్యాల రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో చేర్యాల రచయితల సంఘం అధ్యక్షులు మంగళగిరి రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎలికట్టె ఐలయ్య, ఉప్పల ప్రభాకర్, తాడెం ప్రశాంత్,పాశి కంటి వెంకటరమణ,ఆకుల కొమ్ము నర్సింగ రావు,రాంరెడ్డి, అంబటి అంజయ్య,సిద్దంచ వెంకట స్వామి,చందా శ్రీకాంత్,జనార్ధన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఎమ్మెల్యే టికెట్‌కు నేను అర్హుడిని

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంప మహేందర్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడం కోసం 1999 నుండి టికెట్ ను ఆశిస్తున్నాని, గతంలో ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యేకి ప్రజలకు సేవ చేశానని, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులలో అందరికంటే సీనియర్ వాడినని, తనపై ఎలాంటి రాజకీయం మచ్చ లేదని, తనకే టికెట్ ఇవ్వాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంప మహేందర్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. శనివారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నే మైనార్టీ లతో మంచి సంబంధాలు ఉన్నాయని, 30 వేల వైశ్య ఓటర్స్ ఉన్నారని తెలిపారు. తనకు టికెట్ ఇస్తే గట్టి పోటీ ఇస్తానని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మరణించిన వారికి నివాళులు అర్పిస్తున్నామని, ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ 10 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. అంతేగాక దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలన్నీ ఎన్నికల కోసమేనని ప్రజలకు అర్థమైందని, దళిత బంధు హైదరాబాద్ ఎన్నికల ముందు తీసుకొచ్చారని, ఇప్పుడు బీసీ బంధు, మైనార్టీ బంధు పేర్లతో ముందుకు వస్తున్నారని, త్వరలోనే ప్రజలు బీఆర్ఎస్ ను బంద్ చేస్తారని అన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్రకు విశేష స్పందన లభించిందని, దాని నిదర్శనమే కర్నాటక ఫలితాలని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో వైశ్యుల ఓట్లు దాదాపుగా 30 వేల వరకు ఉన్నాయని, ఈసారి వైశ్య సామాజిక వర్గానికి చెందిన తనకు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యులు దాస అంజయ్య, బిక్కుమ అంజనేయులు ముదిరాజ్, అనంతగిరి చంద్రశేఖర్, అక్బర్, బాలకృష్ణ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకు అడ్డంగా ఉన్న పెద్ద పెద్ద చెట్లు రోడ్డుపై పడి వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండటంతో వాహనదా రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చూసిన సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి రోడ్డుకు ఇరువైపుల రోడ్డుపై ఉన్న పెద్ద చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించినందుకు సర్పంచుకు గ్రామస్తులు వాహనదారులు అభినందించారు.

పర్యావరణ రక్షణకు పెద్దపులి పాత్ర అత్యంత కీలకం

- పులులను మనం కాపాడితే, అవి అడవిని తద్వారా మనల్ని కాపాడుతాయి
- ఫారెస్ట్ కాలేజీలో ఘనంగా ప్రపంచ పెద్ద పులుల దినోత్సవం



నవతెలంగాణ-ములుగు

ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమం హైదరాబాద్ (ములుగు) ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా మారిన వాతావరణ పరిస్థితులు, పర్యావరణ రక్షణకు ముప్పుగా మారాయని, ఉన్న అడవుల సంరక్షణ మాత్రమే దీనికి అసలైన పరిష్కారమని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్ %హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్ అన్నారు. అడవుల రక్షణకు పులుల ప్రాధాన్యతే కీలకం అని, పులులను మనం కాపాడితే, అవి అడవిని, తద్వారా ప్రజలను కాపాడుతాయని అన్నారు. ఈ విషయం ప్రతీ ఒక్కరూ గ్రహించి, అడవులను సైతన్యవంతం చేయాలన్నారు. ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పులుల సంఖ్య పెరిగేందుకు దోహద పడ్డాయని, ప్రస్తుతం దేశంలో 3,167 పులులు ఉన్నాయని తెలిపారు. అడవికి రాజులా పులి వ్యవహార శైలి, ప్రవర్తన గురించి ఆసక్తికరమైన విషయాలను ఈ సందర్భంగా పీసీసీఎఫ్ వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతతో అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లలో తీసుకున్న సంరక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య బాగా పెరిగిందని, రానున్న రోజుల్లో మరింతగా పులుల ఆవాసాలను అభివృద్ధి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల సమీప గ్రామాలు, ప్రజలు, జంతువులు, మనుషుల మధ్య సంఘర్షణ నివారణకు కృషి చేస్తున్నామన్నారు. పులుల ఆవాసాల్లో అలజడిని తగ్గించేందుకు కోర్ ఏరియాల్లో ఉన్న గ్రామాల తరలింపు ప్రక్రియను చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు భవిష్యత్ పర్యావరణవేత్తలను తీర్చి దిద్దుతున్న ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లో రాష్ట్ర స్థాయి టైగర్ డే నిర్వహించడం శుభ పరిణామమని డీన్ ప్రియాంక వర్గీస్ అన్నారు. అటవీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ కార్యక్రమం అత్యంత ఉపయోగకరం అని అన్నారు. రాష్ట్ర స్థాయి అటవీ అధికారులు, ఉద్యోగులు, ఫారెస్ట్ కాలేజీ, ఫారెస్ట్ అకాడమీ (దూలపల్లి) శిక్షణ (ట్రైనీలు) మొత్తం నాలుగు వందల మంది టైగర్ డే ఉత్సవాల్లో పాల్గొన్నారు. టైగర్ థీమ్ గా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులు, ఉద్యోగులకు బహుమతులను అందించారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వుల అభివృద్ధి, ఫొటోగ్రాఫ్స్ ఫీల్డ్ డైరెక్టర్లు వినోద్ కుమార్, క్షితిజలు కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పులుల రక్షణ కోసం అటవీశాఖ తీసుకుంటున్న చర్యలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఫారెస్ట్ కాలేజీ కొత్తగా ప్రారంభిస్తున్న ఎం.ఎస్సీ (వైల్డ్ లైఫ్) ప్రోగ్రామ్ ను కార్యక్రమంలో ఆవిష్కరించారు. హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ తరపున ఇమ్రాన్ సిద్ధికీ తాము పులుల సంరక్షణ కోసం చేస్తున్న పనులను సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్ (విజిలెన్స్) ఎలూసింగ్ మేరు, అడిషనల్ పీసీసీఎఫ్ (ఐ.టీ) వినయ్ కుమార్, సీసీఎఫ్ రామలింగం, హైదరాబాద్ సీసీఎఫ్ సైదులు, ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఆశ, ఫారెస్ట్ కాలేజీ అధికారులు శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, తదితరులు హాజరయ్యారు.

చెత్తకుప్పల్లోకి చేరే వ్యర్థాలను తగ్గించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లోని చెత్తకుప్పల్లోకి చేరే వ్యర్థాలను రీసైక్లింగ్ తో తగ్గించాలని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శనివారం హుస్నాబాద్ లోని 20వ వార్డు లో ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను ట్రిపుల్ ఆర్ లు ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అవసరం లేని వస్తువులను రీసైక్లింగ్ చేసి వాటి అవసరానికి వాడాలనే సంకల్పంతో ట్రిపుల్ ఆర్ ముఖ్య ఉద్దేశం అన్నారు. హుస్నాబాద్ ను పరిశుభ్రతా ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , వాల సుప్రజ నవీన్ రావు, బొజ్జ హరీష్, శంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు యండి అయూబ్, బోజు రవీందర్, జాలిగాం , సరిత, ఇంతియాజ్, గడిపే సాదయ్య పాల్గొన్నారు.



రాయపోల్ మండల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావును కోరినట్టు బీజేపీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం దుబ్బాక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయపోల్ మండలంలో ఉన్న సమస్యల పైన అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు మొత్తం గుంతల మయంగా మారి వాహదారులకు, ప్రయాణికులకు రోడ్లపై ప్రయాణించడం ఇబ్బందికరంగా మారిందని.. అలాగే వడ్డేపల్లి గుర్రాల సోఫా చౌరస్తా నుండి రామారం గ్రామం వరకు రోడ్డు మరమతుల కోసం తవ్వి అలాగే మరమ్మతులు చేపట్టకుండా వదిలేవేయడంతో ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇలాంటి అనేక సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేకి విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిండ్ల సత్యం,నాయకులు వెంకట్ గౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



మోహన్‌రావు అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

అక్బర్ పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన కారంగుల మోహన్‌రావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్‌రావు శనివారంవ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జహీరాబాద్ నుంచి గానుగాపూర్‌కు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నుంచి గానుగాపూర్ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు ఆర్టీసీ డిఎం గోపికృష్ణ తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రత్యేక డీలక్స్ బస్సు నడుతామన్నారు. ఇందుకు ఆన్‌లైన్ ద్వారా ముందస్తు రిజర్వేషన్ సీట్లు కూడా జహీరాబాద్ డిపో నుంచి బుక్ చేసుకోవచ్చున్నారు. జహీరాబాద్ నుంచి గానుగాపూర్‌కు ప్రయాణ చార్జీ రూ.250 నిర్ధారించామన్నారు. కావున దత్తాత్రేయ భక్తులు ఈ సదావకాశాన్ని వినయోగించుకోవాలన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీకి చెందిన శ్యామ్‌రావు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 24న మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన శ్యామ్ రావు తిరిగి ఇంటికి రాలేదు. తన ఫోన్ కూడా ఇంట్లోనే వదిలిపెట్టి వెళ్లాడు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినప్పటికీ కాచుకి లభ్యం కాలేదు. దీంతో అతని భార్య ఊర్వశి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ నరసింహులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

నియోజకవర్గంలో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టి.. వాహనాదారుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అధికారులను ఆదేశించారు. శనివారం వట్‌పల్లి మండలంలోని రాయిపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారిని, దెబ్బతిన్న రోడ్లను, గుంతలను ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లన్నిటికీ మరమ్మతులు చేపట్టేందుకు టెండర్లను పిలవాలని, త్వరితగతిన మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్అండ్‌బి



ఏఈ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మామిడి వాగు బ్రిడ్జ్‌ని పరిశీలించిన ఎస్ఈ



నవతెలంగాణ-న్యాల్‌కల్

వర్షాలతో శిథిలావస్థ స్థితికి చేరుకున్న రేజింతల్ గ్రామ రోడ్డులో గల మామిడివాగు బ్రిడ్జీని సంగారెడ్డి జిల్లా ఎస్ఈ వసంత్ నాయక్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. నూతన హై లెవెల్ బ్రిడ్జి కోసం ప్రతిపాదనలు పంపడానికి పరిశీలించినట్టు ఆర్అండ్‌బి ఏఈ సంధ్యారాణి తెలిపారు. కొత్త బ్రిడ్జ్ కొరకు అంచనా వేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఈఈ ఆర్చిపస్, డీఈ నరసింహులు తదితరులు ఉన్నారు.

ఈనెల 31న ఎస్వీ కన్వెన్షన్‌లో రైతు కిసాన్ సదస్సు

నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 31న పస్తపూర్ ఎస్వీ కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్‌లో రైతు (కిసాన్) కాంగ్రెస్ అధ్వర్యంలో రైతు సదస్సు, సభను నిర్వహించ నున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మడ్లాడుతూ.. ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడుతున్న రైతులు.. వారి సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణను ఈ సమావేశంలో రూపొందిస్తార న్నారు. అలాగే చెరకు రైతులకు బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలని, ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీన పర్చు కుని గానుగ అడించాలన్నారు. కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారం, పేదల పోడు భూముల పట్టాల పంపిణీ, వక్ఫ్ పేరుతో పేదల భూములు ప్రభుత్వం లాగేసుకోవడం, నిమ్జ్ బాధిత రైతులకు అండగా, భూమి కోల్పోయిన రైతులకు 2013 చట్ట ప్రకారం మార్కెట్ విలువతో ధరకు నాలుగు అంతలు ఎక్కువగా నష్టపరిహారం చెల్లంచాలని, భూమి కోల్పోయిన రైతులకు నిమ్స్ లో ఉద్యోగాలు కల్పించాలనే తదితర డిమాండ్లతో సభ నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రతిపక్ష నాయకులు మల్లు బట్టి విక్రమార్క, కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు సుక్పల్ సింగ్ కైరా, ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, పలువురు శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్నారు. కాబట్టి నియోజకవర్గంలోని పార్టీ మాజీ, ప్రస్తుత పట్టణ, మండలాధ్యక్షులు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మెన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామధ్యక్షులు, పట్టణ వార్డు అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ సెల్ మహిళా, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు హాజరై దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిద్దు సాహెబ్ దర్గాను సందర్శించిన ఢిల్లీ వసంత్

నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని 1వ వార్డు శ్రీమాణిక్ ప్రభు వీధిలో వెలసిన సిద్దు సాహెబ్ దర్గాను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఢిల్లీ వసంత్ శనివారం సందర్శించారు. సిద్దు సాహెబ్ పిర్లకు దట్టి, నైవేద్యం సమర్పించి.. ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొహరం పండుగ మతసామరస్యానికి ప్రతీక అన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అందరూ కలిసి గొప్పగా చేసుకొనే పండగ మొహరం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్, బరూర్, దత్తాత్రి ముదిరాజ్, మహిపాల్ యాదవ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు తర్లపల్లి రమేష్, మాధవ్ రెడ్డి, రహిం, అక్బర్,



ముక్రం, అరిఫ్ షకీల్, విష్ణు, అహ్మద్, అల్లు, నరేష్, సురేష్, బిచ్చప్ప, కృపవర్దన్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ కులాలకు లక్ష విరాళం

నవతెలంగాణ-వట్‌పల్లి





కులమతాలకు అతీతంగా జరుపుతున్న మొహరం పండుగ ఎంతో ఆనందాన్ని తృప్తిని అశ్వదిస్తుందని కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామ ఉప సర్పంచ్, ఎంఆర్ఎఫ్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ ఉద్యోగి ఇంద్రరెడ్డి అన్నారు. మండలంలోని గౌరైకల్ గ్రామంలో శనివారం నిర్వహించిన మొహరం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామస్తులు ఐక్యతతో ఉత్సాహంగా డప్పు చప్పులతో, ఆటా పాటలతో ఘనంగా పండుగను నిర్వహించారన్నారు. అనంతరం మైనార్టీ కమ్యూనిటీకి రూ.30 వేలు, బీసీ కమ్యూనిటీకి రూ.30 వేలు, ఎస్సీ కమ్యూనిటీకి రూ.30 వేలు, మరో 10 వేలు కలిపి మొత్తంగా లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. నగదు ఆదివారం సాయంత్రం కల్లా అందజేస్తానని స్పష్టం చేశారు. ఆయన వెంట అనంతసాగర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, గౌరైకల్ గ్రామా నికి చెందిన మైనార్టీ నాయకులు ఖలీల్, జమాల్, జియో ద్దీన్, పోలీస్ శేఖర్, బోయిని సత్యం, ఆయా కులాల చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



'బెహతర్ భారత్‌కి బున్యాద్'లో పాల్గొన్న ముల్గి మల్లికార్జున్

నవతెలంగాణ-జహీరాబాద్

కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో మూడ్రోజుల పాటు జరిగిన 'భెహతార్ భారత్‌కి బున్యాది' జాతీయ స్థాయి యువజన కాంగ్రెస్ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నాయకులు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముల్గి మల్లికార్జున్ పాల్గొన్నారు. ఆయనతోపాటు జిల్లా నాయకులు జహీర్ అరబ్బీ, అస్సెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ బబ్లు ఉన్నారు.



నిజాం నిరంకుశ పాలన విముక్తికి పోరాడిన గొప్ప వ్యక్తి పండగ సాయన్న

నవతెలంగాణ-సిద్దిపేట

బ్రిటిష్ నిజాం నిరంకుశ పాలన విముక్తి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి పండగ సాయన్న అని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల బాల్ రంగం అన్నారు. సిద్దిపేట పట్టణంలో ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో పండుగ సాయన్న 135 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల్ రంగం మాట్లాడుతూ పీడిత, అణగారిన వర్గాలకు అండగా ఉన్న గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన చరిత్రను ప్రపంచానికి తెలియకుండా కొన్ని కుట్రలు చేశారని, పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భూస్వా ములకు, రజాకారులకు వ్యతిరేకంగా పోరాడిన సాయన్న నేటికీ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచి ఉన్నారని తెలిపారు. పండగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు మల్యాల కిషన్, ముదిరాజ్ సంఘం చిన్నకోడూరు మండలాధ్యక్షులు వెంకటేశం సిద్దిపేట పట్టణ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మిద్దె రవి, పాతర్ల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం పట్టణ నాయకులు కృష్ణ, రాజేష్, శీను, నరసింహులు, శ్రీను, నాగరాజు, సునీల్, నరేష్, నాగరాజు, వెంకటేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మొహరం పండుగ

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఆయా గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా పీర్ల పండగ(మొహరం)ను శనివారం ఘనంగా జరిపారు. గ్రామాలోన్ని పలు వీధులగుండా డప్పు చప్పుళ్లతో పీర్లను ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు పీర్లను దర్శించుకుని దట్టీలు కట్టి, ఊది బెల్లం చదివించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పీర్ల మసీదు వద్ద ఆల్వా చుట్టు పీర్లు ఊరేగిస్తూ.. ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ పిల్లలు పెద్దలు తేడా లేకుండా ఉత్సాహంగా పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅయా గ్రామాలు ప్రజలు, గ్రామస్థులు, యువకులు, మహిళలు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన పర్వతం ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని కిరణ్ కుమార్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ బొడిగం మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ పంజాల రాజు,పార్టీ అధ్యక్షులు కటుకూరి శ్రీరాములు, గంగరబోయిన సిద్దులు,బేడబుడిగ జంగాల మండల అధ్యక్షులు పర్వతం సంపత్, నాయకులు ఆకుల జంపయ్య, కటుకూరి మల్లేశం, ఆకుల దేవరాజ్, పర్వతం పెద్ద కనకయ్య, చిన్న కనకయ్య, వెంకటేశం, మల్లికార్జున్, ఉదయ్, వేణు, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సినారె రచనలు అమోఘం

- బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం

నవతెలంగాణ-సిద్దిపేట



తెలుగు సాహిత్యంలో చెదరని ముద్ర వేసి, సాహితీ సంపద సృష్టించిన నాటి జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి చిరస్మరణీయులని, తెలుగు సాహిత్యంలో సినారె రచనలు అమోఘమని బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం అన్నారు. సినారె జయంతి సందర్భంగా సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో సినారె చిత్రపటానికి పూలమాలవేసి, ఆయన మాట్లాడుతూ పద్యం, కథ, కవిత్వం, గజల్ పలు ప్రక్రియలలో రచనలు చేయడంతో పాటుగా, ఇటు సాహిత్యంలోనూ అటు సినీ రంగంలోనూ పేరుప్రఖ్యాతులు గాంచిన సినారె యువతకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. పలు భాషలలో నిష్ణాతులైన, రాజ్యసభ సభ్యులుగా సేవలందించి ఖ్యాతి నొందారన్నారు. సినారెతో సిద్దిపేట కవులకు గల అనుబంధాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కవులు బస్వరాజ్ కుమార్, కోణం పర్శరాములు, పెందోట వెంకటేశ్వర్లు, శ్రీచరణ్ సాయిదాస్, యాడవరం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో మోసపోయాం

- నేటికీ పోరాటం చేయాల్సిన పరిస్థితి
- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వివేక్ వర్ధన్



నవతెలంగాణ-మిరుదొడ్డి

నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో, పదేళ్ల కేసీఆర్ పాలనలో మోసపోయి నేటికీ వాటి కోసమే పోరాటం చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వివేక్ వర్ధన్ అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో తెలంగాణ విద్యార్థి కధనబేరి వాల్‌పోస్టర్లను ఏబీవీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆగస్టు ఒకటో తేదీన తెలంగాణ విద్యార్థి కధనభేరిని పురస్కరించుకొని చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరావాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు, అధ్వాన స్థితిలో పాఠశాలలో ఆగమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీలు కళాశాలలో పాఠశాలలో ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీపీ నాయకులు విజయ్, కరుణాకర్, అంజి, చంద్రకుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-కొండపాక

కొండపాకకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను భారత జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతల ప్రశాంత్ శనివారం అందజేశారు. కొండపాక కు చెందిన ఆరుట్ల ఎల్లవ్వ , మంతురి స్వామి , బండారు కనకయ్య, బండారు రామయ్యలకు మొత్తం రూ 1,70,000 ల చెక్కులను అందజేశారు.

24 వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-గజ్వేల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 24వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సంఘం జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 31వ తేదిన కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య గజ్వేల్ మండల కమిటీ సభ్యులు వెంకటాచారి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు మహాలక్ష్మి, స్వామి, తిరుపతి, శివకుమార్ యాదయ్య, పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ డిమాండ్ చేశారు. నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కారోబార్ల సంఘం నాయకులు బోనాల మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎండనక వాననక చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షుడు పిల్లి రవీందర్, కార్యదర్శి బిళ్ళం బాలయ్య, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, అంకని పరశు రాములు, ఇప్పల రాజశేఖర్, గుండెబోయిన యాదయ్య, మన్నె యాదవ్వ, భాగ్యవ్వ, పుర్ర ఎల్లవ్వ, పోశవ్వ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తొగుట

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు మస్కురి శంకర్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని విమర్శించారు. నిత్యం పారిశుధ్య కార్మికులు గ్రామాలను పరిశుభ్రంగా చేయడం వల్ల కేంద్రం నుంచి బహుమతులు అందుకుంటున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మాణిక్యం, నర్సయ్య, కిషన్, స్వామి, యాదగిరి, భూపతి, సాయిలు, రాములు, నర్సింలు, మల్లయ్య తదితరులు ఉన్నారు.





నవతెలంగాణ-మిరుదొడ్డి

రోజుల తరబడి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని సీఐటీయూ మండల కార్యదర్శి అంజయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్న చూపు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్మికులు సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆరోపించారు. వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మల్లేశం, రాములు, నరసవ్వ, సురేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి పీర్ల పండుగ ప్రతీక

నవతెలంగాణ-మిరుదొడ్డి

మతసామరస్యతకు ప్రతీక పీర్ల పండుగను మిరుదొడ్డి మండల వ్యాప్తంగా నిర్వహించారు. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా పీర్ల పండుగ ఊరేగింపులో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పీర్ల ఊరేగింపును నిర్వహించడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా పీరీలను ఊరేగించి ఐక్యతను చాటుకున్నారు. పీరీలకు భక్తులు దట్టీలను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పీర్ల పండుగను పురస్కరించుకొని హిందువులు ముస్లింలకు అలాయి బలాయి చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



నవతెలంగాణ-నంగునూరు

మండల పరిధిలోని వివిధమైన గ్రామాల్లో మొహర్రం పండుగ వేడుకలు శనివారం నిర్వహించారు. హిందూ, ముస్లింలు కలిసి చేసుకునే పీర్ల పండుగ అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. మండలంలోని సిద్దన్నపేట, గట్లమల్యాల, మైసంపల్లి, ఖాత, రాంపూర్, మగ్దుంపూర్, పాలమాకుల తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. మొహర్రం పండుగ శనివారంతో ముగిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పీర్లను గ్రామాల్లో ఊరేగింపుగా తీసుక వెళ్ళారు. ప్రజాప్రతినిధులు, కమిటీ నిర్వాహకులు పండుగలో పాల్గొన్నారు.





నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మొహర్రం వేడుకల్లో పీర్ల ఊరేగింపులో శనివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మొహర్రం వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకమని.. మతాలకతీతంగా జరుపునే మొహర్రం వేడుకల్లో ప్రజలందరూ పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే రసమయి సూచించారు.

ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ గాడిదకు సీపీఐ వినతిపత్రం

నవతెలంగాణ- చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో వంతెన నిర్మాణం చేపట్టడంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వైఖరిని నిరసిస్తూ శనివారం వంతెన నిర్మించే ప్రదేశంలో గాడిదకు వినతి పత్రం అందజేసి సీపీఐ నాయకులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి కడవేరుగు మీదుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట, హైదరాబాద్ పట్టణాలకు వందలాది మంది ప్రయాణికులు నిత్యం ప్రయాణించే రహదారి కల్వర్టు పూర్తిగా ధ్వంసమై నీరు ప్రవహించడంతో కల్వర్టును దాటి ప్రయాణం చేయాలంటే ఇబ్బందికరంగా మారిందదన్నారు. ప్రమాదాలు జరిగి అనేక మంది తీవ్ర గాయాలైన సంఘటనలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం వంతెన నిర్మాణానికి తాత్కాలికంగా రూ.10 లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం వారి అసమర్థత పాలనకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యేకు, అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేసినా, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టు నాయకులపై ఇటీవల ఎమ్మెల్యే చేసిన



వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, మండల సభ్యులు భాస్కర్ రెడ్డి, వెలుగల యాదగిరి, తిగుల్ల కనకయ్య, యాట లక్ష్మయ్య, సిద్దిరాం భద్రయ్య, మేర్గోజు వెంకటేశం, ఉడుగుల శ్రీనివాస్, రాజు, మల్లేశం, రమేష్, ఎల్లయ్య, నహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై నరేష్

నవతెలంగాణ-మిరుదొడ్డి

గత కొద్దిరోజులు కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మిరుదొడ్డి ఎస్సై నరేష్ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీవ్ర వర్షాలతో చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహించడం జరుగుతుందన్నారు. చేపల వేట కోసం చెరువులు, వాగుల వద్దకు ఎవరు కూడా వెళ్ళవద్దని సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడైనా చెరువులు కుంటలు వాగులో పడి గల్లంతయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని మండల ప్రజలకు సూచించారు. గ్రామాల్లో ఏవైనా



సమస్యలు తలెత్తితే 100, లేదంటే నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - దౌల్తాబాద్



దౌల్తాబాద్ వ్యవసాయ రైతు వేదిక పరిధిలోని ఉప్పరపల్లి, గువ్వలేగి, పోసాన్ పల్లి, గోవిందాపూర్, కోనాయపల్లి, దౌల్తాబాద్ అన్నదాతలు వచ్చే నెల 5వ తేదీ వరకు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని దౌల్తాబాద్ క్లస్టర్ వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి అంబటి రాజా గౌడ్ తెలిపారు. అర్హులైన రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలోని కొండంరాజుపల్లి, ఖాతా గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి బియ్యం పంపిణీ చేశారు. కొండంరాజుపల్లి గ్రామానికి చెందిన ముక్క కనకయ్య కూతురు ముక్క సంపూర్ణ, ఖాతా గ్రామానికి చెందిన కంటె ఐలయ్య లు గత పది రోజుల క్రితం అనారోగ్యం తో మరణించారు. ఈ విషయాన్నీ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి దృష్టికి తీసుకపోయారు. తక్షణమే స్పందించి శనివారం మృతుల కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.తనవంతు సహాయంగా ఒక్కొక్క కుటుంబాని 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్,రాగుల కృష్ణ,జంగిటి శ్రీనివాస్, బండారి రాజు,తిరుపతి, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిగారు మరిన్ని నిధులు ఇవ్వండి

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డుకు మరిన్ని నిధులు ఇవ్వాలని కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి హరీష్ రావుకు ఆమె వినతిపత్రం ఇచ్చారు. రెండో వార్డులో మాంకాలమ్మ దేవాలయం నుండి రాజిరెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డుకు సుమారు రెండు కోట్ల వరకు నిధులు అవసరం ఉంటున్నట్లు మంత్రి దృష్టికి తీసుకుపోయారు. అదేవిధంగా వార్డు అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. రాజిరెడ్డిపల్లి గ్రామంలో కురుమ కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా మంత్రి హరీష్ రావు స్పందించారు. నిధులు మంజూరుకు సంబంధిత శాఖ అధికారులకు సూచిస్తానని మంత్రి చెప్పారు.

డబుల్ ఇండ్లు మీరిస్తారా? మేం ఇవ్వాలా?

ఆగస్టు 20లోగా ఇవ్వకుంటే మేమే గృహప్రవేశాలు చేయిస్తాం
ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు

నవ తెలంగాణ -దుబ్బాక : దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆగస్టు 20లోగా డ్రా తీసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, లేకపోతే తామే లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తామని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో హామాలి కార్మికుల కోసం నిర్మించిన 84 గదులతో కూడుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ నిర్మాణాలు పూర్తయి రెండేళ్లవుతున్న నేటికీ ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు.ఇప్పటికీ వీటిలో కరెంటు,నల్లా కనెక్షన్లు పూర్తి చేయలేరని మండిపడ్డారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆగస్టు 15 లోగా లబ్ధిదారుల పేర్లతో కూడిన డ్రా ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలోని పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆగస్టు 20 కల్లా పంపిణీ చేయకపోతే తామే లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు చేయిస్తామని ఎమ్మెల్యే రఘునందన్ రావు హెచ్చరించారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్ నాయకులు,కార్యకర్తలున్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్‌కి శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట : నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి కాన్గల్ పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. గజ్వేల్ పట్టణ పోలీసు స్టేషన్ నుంచి మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్ఐ వై.నరేష్‌ను శాలువతో సన్మానించారు. తొగుట మండల పరిధిలో ఉన్న గుడికందుల గ్రామం మిరుదొడ్డి పోలీసు స్టేషన్ పరిధిలో ఉండడం వల్ల చైర్మన్ స్వంత గ్రామం గుడికందుల కావడంతో మర్యాద పూర్వకంగా శుభాకాంక్షలు తెలి పారు.

బిక్షపతి కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ-మిరుదొడ్డి : గుండెపోటుతో మృతి చెందిన బిక్షపతి కుటుంబాన్ని శనివారం ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, బీఆర్ఎస్ నాయకులు సుకురి లింగం, సర్పంచ్ బాల నరసింహులు తుమ్మల బాలరాజులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జోగారి బిక్షపతి మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వ్యక్తం చేశారు. అనంతరం ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, కోఆప్షన్ సభ్యులు హైమద్ యాదగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం పండుగ









నవతెలంగాణ-మద్దూరు

కుల మతాలకతీతంగా మొహర్రం పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటారని జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి గ్రామంలోని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డితో కలిసి మొహర్రం పండుగ ఉత్సవాల్లో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దిపడగ లలిత,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మొహర్రం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందు, ముస్లీం సోదరులు పీరీలను దర్శించుకొని అలాయ్ బలాయ్ తీసుకున్నారు. అలాగే తంగళ్ళపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పీరీలను దర్శించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహర్రం పండుగ ఇమామ్ హుస్సేన్, హుస్సేన్‌ల త్యాగ నీరతికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ అన్నారు. చెడుకు వ్యతిరేకంగా ఇమామ్ హుస్సేన్ హుస్సేన్‌లు పోరాడి వీరమరణం పొందారన్నారు. ప్రతి గ్రామంలో హిందువులు, ముస్లింలు కలిసి వారి త్యాగాలని గుర్తు చేస్తూ పీరీలను నెలకొల్పి పది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారన్నారు. పులి వేషాలు వేస్తూ ఊరంతా పీరీలను ఊరేగిస్తారు.10వ రోజు మటికీలలో పాల శరబత్, మలిదా ముద్దలు, దట్టీలు, కుడుకలు లాంటివి దేవునికి నైవేద్యంగా సమర్పించి జరుపుకుంటా రన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, ఉపాధ్యక్షుడు గూడ స్వామి, అన్నాడి రాజేందర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, గ్రామ ఉపాధ్యక్షుడు పులి రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని ఉప్పరపల్లి దొమ్మాట సూరంపల్లి గాజులపల్లి తదితర గ్రామాలలో పీర్ల పండుగలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పండుగకు ఎంతో దూర ప్రాంతంలో ఉన్నవారు కూడా స్వగ్రామానికి వచ్చారు.

నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా గ్రామాల్లో పీర్లను పండుగను తొమ్మిది రోజుల క్రితం ప్రారంభించారు. శనివారం తొమ్మిదవ రోజు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. కులమతాలకతీతంగా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

మహిళల ఉపాధి కోసమే ఉచిత కుట్టు శిక్షణ



నవతెలంగాణ - చిన్నకోదూరు

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఉపాధి కోసమే ఉచిత కుట్టు శిక్షణ మహిళలు ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఎల్లాయపల్లి, చెలకలపల్లి గ్రామాలలో సిఎస్ఆర్ ఫండ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాలు ఎంపిపి కూర మాణిక్య రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, మంత్రి హరీష్ రావు సహకారంతో సిద్దిపేట జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. మంత్రి హరీష్ రావు ప్రత్యేక చొరవతో రెండు గ్రామాల్లో కట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభించినట్లు,మొదటి విడతగా 50 మంది మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతుల్లో అంతగిరి రిజర్వాయర్ ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన మహిళలకు మొదటి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా మహిళలకు 30 రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ తీసుకుంటున్న మహిళలకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు, దశలవారీగా గ్రామంలోని మహిళలందరికీ కుట్టు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నదని ,మహిళల కోసం ప్రవేశ పెడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, డిసిసిబి డైరెక్టర్ రామచంద్రం, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు వెంకటేశం, వైస్ ఎంపిపి పాపయ్య, మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ లు బొడిగే సదానందం గౌడ్,కనకరాజు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, సర్పంచులు మహేందర్, జీవిత బాబు, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం మహిపాల్, నాయకులు రవీందర్ రెడ్డి, సిసి శ్రీనివాస్ రెడ్డి,మహిళలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం

నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన పర్వతం ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని కిరణ్ కుమార్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ బొడిగం మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ పంజాల రాజు, పార్టీ అధ్యక్షులు కటుకూరి శ్రీరాములు, గంగరబోయిన సిద్దులు, బేడబుడిగ జంగాల మండల అధ్యక్షులు పర్వతం సంపత్, నాయకులు ఆకుల జంపయ్య, కటుకూరి మల్లేశం, ఆకుల దేవరాజ్, పర్వతం పెద్ద కనకయ్య, చిన్న కనకయ్య, వెంకటేశం, మల్లికార్జున్, ఉదయ్, వేణు, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ-రాయపోల్ : బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, భరోసా కల్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్పదయాకర్. రాయపోల్ మండలం రామారం గ్రామంలో మృతి చెందిన గొల్లపల్లి ఎల్లవ్వ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గొల్లపల్లి ఎల్లవ్వ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఎల్లవ్వ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంతు, సందిప్ రెడ్డి, నరేష్, నాగులు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, స్వామి గొల్లపల్లి మహేష్, ప్రసాద్ గౌడ్ గోపాల్ సంతోష్ కుమార్ ఉదయపూర్ లక్ష్మణ్ గ్రామ అధ్యక్షులు నర్సింలు, శంకర్, మస్తాన్ పటన్ అలీ రాయపోల్ రాజు తదితరులు పాల్గొన్నారు

నిరుపేదల పక్షపాతి సీఎం కేసీఆర్

నవతెలంగాణ-చేర్యాల : నిరుపేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. చేర్యాల మండల పరిధిలోని గుర్జకుంట గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గర్నపల్లి బాలలక్ష్మి అనారోగ్యంతో వైద్యానికి డబ్బులు ఖర్చు కాగా విషయాన్ని తెలుసుకున్న కిరణ్ కుమార్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 30 వేలు మంజూరు చేయించారు. ఆ చెక్కును శనివారం బాధితురాలికి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మనగోని బాలరాజు, ఎర్ర యాదగిరి, బొప్పనపల్లి అయాలం, గర్నపల్లి శ్రీనివాస్, గర్నపల్లి ఆంజనేయులు, కుందారపు వేణు, బొమ్మనగోని ప్రణీత్, రామకిష్టయ్య, ఉదయ్, వేణు, రాజు, అజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

స్వామి కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-తొగుట : స్వామి కుటుంబానికి అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు భరోసా ఇచ్చారు. శనివారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన మద్ది స్వామి (40) అనారోగ్యం బారిన పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాయకులు ఆయన పార్థీవ దేహానికి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతుగా రూ.4500 ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పిట్ల వెంకటయ్య, సుతారి రాములు, ఎంగలి లక్ష్మన్, ఎంగలి సత్తయ్య, సుతారి రాంబాబు, ఎంగలి యాదగిరి తదితరులు ఉన్నారు.

పేద ప్రజలకు ప్రభుత్వం అండ

నవ తెలంగాణ-మిరుదొడ్డి : పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, సుకురీ లింగంలు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం అల్వాల, లింగుపల్లి గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు ఎంతగానో అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. సర్పంచ్ బాల్ నర్సింలు, కిష్టయ్య కో ఆప్షన్ సభ్యులు హైమద్, దిలీప్ యాదగిరి శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.